


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 19 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 242 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఉల్లంఘనులపై సీ-విజిల్



12లో

# సొంత విచక్షణతో ఓటేయండి



**హైదరాబాద్, నవంబర్ 18 (అక్షరం న్యూస్)**

ఎన్నికల్లో ఆషామాషీగా, అలవోకగా.. చిన్నాయన చెప్పిండని.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేయొద్దని.. సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పిలుపునిచ్చారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదు.

ఎక్కడైతే వచ్చిందో ఆ దేశాలు బ్రహ్మాండంగా దూసుకుపోతున్నాయి. మనదగ్గర ఎలక్షన్లు వచ్చినయంటే అన్నీ అబద్ధాలు, అభాండాలు, బద్నాంలు, బట్టకాల్చిమీదేసుడు, లొల్లులు, కొట్లాడుకునడు.. కత్తులుపట్టి పొడుసుడు ఇవన్నీ కళ్లారా చూశాం. అమెరికాలాంటి దేశాల్లో సభలు కూడా జరుగవ్. టీవీల్లోనే మాట్లాడుతరు. పార్టీ పాలసీ చెబుతరు. దానిపైనే ప్రజలు ఓటేస్తరు. ఆ పరిణితి కొంచెం కొంచెం వస్తున్నప్పటికీ ఇంకా రావాల్సిన అవసరం ఉంది. మన దేశంలో అది బాగా రావాలని మనసారా కోరుకుంటున్నా'నన్నారు.

**అభ్యర్థుల వెనుక పార్టీల చరిత్రను చూడాలి..**

'ఎన్నికల్లో పార్టీకొకరు నిలబడుతరు. ఎట్లయిన 30వ తారీఖున ఓట్లు పడుతయ్. 3 తారీఖున లెక్కబడుతరు. ఆడికి దుకాణం అయిపోతది. ఇది జనరల్‌గా మనకు తెలిసిన లెక్క. అసలు లెక్క అది కాదు. ఎన్నిక వస్తే ఏం జరగాలంటే.. నిలబడ్డ వ్యక్తి గుణం, గణం చూడాల్సిందే. ఎలాంటి వ్యక్తి ? ఏం చేస్తడో చూడాలి. ముఖ్యంగా అభ్యర్థుల వెనుక పార్టీల చరిత్రను చూడాలి. ఆ పార్టీల నడవడిక, దృక్పథాన్ని పరిశీలించాలి. రాష్ట్రం యొక్క ఆర్థిక స్థితి గురించి వాళ్ల అవగాహన ఏంది. వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ఎటు తీసుకుపోతరు? ఈ విషయంపై ప్రతి గ్రామంలో చర్చ జరిగితే అది నిజమైన ప్రజాస్వామ్యం. అప్పుడు తెలివితోని ఓటు వేసినట్లవుతుంది. తప్పకుండా తెలివికల్ల ప్రభుత్వం వస్తుంది.

రాష్ట్రానికి మంచి జరుగుతుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నేను చెప్పే నాలుగు మాటలను గ్రామాల్లో చర్చ పెట్టాలి. నిజానిజాలు తేల్చాలని కోరుతున్న. ప్రజాస్వామ్యంలో ప్రజల దగ్గర ఉండే ఒకేఒక వజ్రాయుధం ఓటు. అది సామాన్యమైటువంటిది కాదు. ఆషామాషీగా అలవోకగా.. మా చిన్నాయన చెప్పిండు.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేయాల్సింది కాదు. సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలి. ఐదుసంవత్సరాలు రాష్ట్రం తలరాతను, తద్వారా మనందరి తలరాతను ఓటు మారుస్తుంది. చైతన్యం లేని ప్రజలను చైతన్యవంతం చేయాలి. చైతన్యం ఉన్న యువత వాస్తవాలపై చర్చ పెట్టాలి. అప్పుడు నిజమైన ప్రజాస్వామిక పరిణితి వచ్చే అవకాశం ఉంటుంది. మేలు జరిగే అవకాశం ఉంటుంది' అన్నారు.

**బీఆర్ఎస్ పని చేస్తున్నదే తెలంగాణ కోసమే..**

'బీఆర్ఎస్ పార్టీ చరిత్ర మీ అందరి కండ్ల ముందే ఉన్నది. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రజల హక్కుల కోసం. పని చేస్తున్నది కూడా తెలంగాణ కోసమే. కాంగ్రెస్ చరిత్ర కండ్ల ముందున్నది.



బీఆర్ఎస్ మీ ఆశీర్వాదంతో పదేళ్లుగా అధికారంలోకి ఉన్నది. అంతకు ముందు కాంగ్రెస్ 50 సంవత్సరాలు అధికారంలో ఉంది. 50 సంవత్సరాల కాలంలో వాళ్లు ఏం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ నడక ఏంది? అనేదానిపై చర్చించాలి. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం. కాంగ్రెస్ చరిత్రనేమో ఉన్న తెలంగాణను ముంచింది. మన తెలంగాణ మనకే ఉండే. దాన్ని జబర్దస్తీగా తీసుకుపోయి తెలంగాణ ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఆంధ్రాలో కలిపి 58 ఏళ్లు ఏడిపించారు. 1969 సంవత్సంలో పిట్టల్లా 400 మందిని కాల్చి చంపారు. 2001 మనందరం కలిసి మొదలుపెడితే 2004లో మనతో పొత్తు పెట్టుకుంటమని ముందుకువచ్చారు. తెలంగాణ ఇస్తమని మాట ఇచ్చారు. మరి 2004లో పొత్తుతో ఇక్కడ, ఢిల్లీలో అధికారం వచ్చింది. 2005, 2006లో తెలంగాణ ఇవ్వాల్సి ఉన్నా.. ఇవ్వకుండా ధోఖా చేసింది మనం మొండిగా కొట్లాడం. రాజీపడలేదు' అన్నారు.

**పదేళ్ల తర్వాత తెలంగాణ ఉట్ల ఉన్నదో ఆలోచన చేయాలి..**

'ఎట్లన్న మూవ్‌మెంట్‌ను కిందమీద చేయాలని చూశారు. ఎమ్మెల్యేలను కొనాలని చూశారు.

# ధరణి ముద్దు.. పట్వారీ వ్యవస్థ వద్దు.

## ఆలోచించి ఓటేయండి : మంత్రి కేటీఆర్

కామారెడ్డి : కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేసి, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తెలిపారు. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు తమకు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గం పెద్దమల్లారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ధరణి పోర్టల్‌ను ఎత్తేసి పట్వారీ వ్యవస్థ తీసుకురావాలని కాంగ్రెసోళ్లు అంటున్నారు. పట్వారీలను తీసుకొచ్చి మళ్లీ మన జీవితాలను ఆగం చేస్తారట..? రైతులను చావగొట్టి దళారుల రాజ్యం తెస్తామని అంటున్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్‌కు ఓటేయండి. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు మాకు ఓటేయండి. ధరణిలో కూడా ఇబ్బందులు ఉండొచ్చు. ఏమన్నా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే మంచిగా చేసుకుందాం. ఎలుకలు ఉన్నాయని చెప్పి ఇల్లును కాలబెట్టుకోం కదా..?



# ఫైనల్ ఫైట్

**భారత్ ఆస్ట్రేలియా వన్డే వరల్డ్‌కప్ తుది సమరం**

**మూడుపై భారత్ గురి సిక్సర్‌పై ఆసీస్ నజర్**

**నెల రోజులకు పైగా క్రీడాభిమానులను ఊర్రూతలూగించిన వన్డే ప్రపంచకప్ చివరి అంకానికి వచ్చేసింది. మరికొన్ని గంటల్లో విశ్వ విజేతను తేల్చే సమరానికి తెరలేవనుంది.**

టోర్నీ ప్రారంభం నుంచి అప్రతిహత విజయాలతో దూసుకెళ్తున్న టీమ్ ఇండియా.. ఐదుసార్లు విశ్వ విజేత ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్ వేదికగా అమీతుమీకి సిద్ధమైంది. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో బలంగా ఉన్న రోహిత్‌సేన.. కంగారూ సవాల్‌ను అధిగమించి ముచ్చటగా మూడోసారి విశ్వ విజేతగా నిలువాలని 140 కోట్ల మంది భారతీయులు ఆశిస్తుంటే.. సిక్సర్ కొట్టాలని ఆసీస్ చూస్తున్నది.

లక్షా ముప్పై వేల మంది అభిమానుల జయజయ ధ్వానాల మధ్య, అతిరథమహారథుల



# ఐటీలో మనమే మేటి

**ఐటీ కారిడార్‌లో అభివృద్ధే నమూనా**

**శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్‌లో గెలుపుపై బీఆర్ఎస్ ధీమా**

**గేటెడ్ కమ్యూనిటీల్లో ప్రభుత్వ పనితీరుపై ఓటర్లు సంతృప్తి**



# ఎన్నికలకు పకడ్బందీ భద్రత

**లక్ష మందితో నిర్వహణ**

**నేడు కేంద్ర బలగాల రాక**

**375 కంపెనీల్లో 25 వేల మంది పోలీసులు**

**25 వేల వరకు కానిస్టేబుళ్లు, హోంగార్డులు**

**రాష్ట్రం నుంచి మరో 50 వేలకు పైగా సిబ్బంది**



## మూడు గంటల కాంగ్రెస్ కావాలా?

# 24 గంటల బీఆర్ఎస్సా?

కాంగ్రెస్‌కు ఓటేసి గోస పడొద్దు

కర్ణాటక రైతులు ఆగమైతున్నరు

కరెంటు లేక పంటలెండుతున్నయ్

3 గంటల్లో 30 సార్లు ట్రిప్పులు

సీఎం కేసీఆర్ హయాంలోనే నిజాంసాగర్ కాల్వల ఆధునీకరణ

బోధన్, నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ రోడ్‌షోల్లో హరీశ్‌రావు



# సొంత విచక్షణతో ఓటేయండి

టీఆర్ఎస్ పార్టీని చీల్చాలని చూశారు. చాలా కుట్రలు చేశారు. చివరకు నాకు తిక్కరేగి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ వచ్చుడో ఏదే ఒకటి తేలాలని ఆమరణ దీక్షకు దిగితే.. ప్రజలు ఉప్పెలా ఉద్యమాలు చేస్తే.. 33 పార్టీలు మద్దతు లేఖలు ఇచ్చిన తర్వాత దిక్కులేదురా అని తెలంగాణ ఇచ్చేందుకు ముందువచ్చారు. ఇది మీ కండ్ల ముందే జరిగిన చరిత్ర. నేను భారతం, రామయణం చెబుతలేను. ఇవాళ పదేళ్లయ్యింది తెలంగాణ వచ్చి. మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం నడుస్తున్నది. మనం ఓ మార్గం వేసుకున్నాం. తెలంగాణ వచ్చిన నాడు.. రాక ముందు.. పదేళ్లకు ముందు తెలంగాణ.. పదేళ్ల తర్వాత తెలంగాణ ఎట్ల ఉన్నదో ఆలోచన చేయాలి' అన్నారు.

నాడు ఆంధ్రోళ్ల బూట్లు మోసుడు.. బాబుకు చెంచాగిరి చేసుడు.. రైఫిల్ రెడ్డిపై సీఎం కేసీఆర్ ఫైర్

జనగామ : తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిపై ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. నాడు ఆంధ్రోళ్ల బూట్లు మోసుకుంటూ, చంద్రబాబుకు చెంచాగిరి చేసుకుంటూ ఉండి, ఇవాళ కేసీఆర్‌ను తిడుతున్నాడు.. ఇది మర్యాదానా..? అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని పల్లా రాజేశ్వర్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.

రాజేశ్వర్ రెడ్డి రందీ పడుతుండు. ఎవడో జనగాం వచ్చి వర్లిపోయిండట. కుక్కలు మస్తు మొరుగుతాయి. దాన్ని లెక్క పెడుతామా..? జనగాంలో మొరిగిపోయిన కుక్క ఏం చేసిందో తెలుసా. రైఫిల్ పట్టుకుని ఎవడ్రా తెలంగాణ ఉద్యమం చేసేదని కరీంనగర్ మీదకు పోయిండు. ఆ రోజు నుంచి ప్రజలు రైఫిల్ రెడ్డి అని పేరు పెట్టిండ్రు. వీళ్లు వచ్చి మాట్లాడుతాం అంటే కనీసం సిగ్గుండాలి అని కేసీఆర్ మండిపడ్డారు.

ఎవరికి పిండం పెట్టాల్నో మీరు నిర్ణయించాలి

ఆంధ్రోళ్ల బూట్లు మోసుకుంటూ ఉండి, ఆ రోజు చంద్రబాబుకు చెంచాగిరి చేసుకుంటూ ఉండి.. ఆనాడు పేగులు తెగేదాకా కొట్లాడిన రాజేశ్వర్ రెడ్డిని, తెలంగాణ ఉద్యమకారులను, వాళ్లందరికి నాయకత్వం వహించి ఆమరణదీక్ష పట్టిన కేసీఆర్‌ను తిడుతుంటే ఇది మర్యాదానా..? ఇదే కాదు కేసీఆర్‌కు పిండం పెడుతా అంటడు. ఎవరికి పిండం పెట్టాల్నో మీరు నిర్ణయించాలి. ఇది మర్యాదానా..? ఇది రాజకీయం అంటారా..? ఇట్ల సభ పెట్టుకుని నీ పార్టీ పాలసీ చెప్పుకో. గెలిచేటోడు చేస్తడా.. ఈ పని, డిపాజిట్లు పోయి ఓడిపోతామని భయపడేటోడే ఈ మొరుగుడు మొరుగుతరు అంతే కదా. తిట్టాలంటే ఈ దేశంలో తిట్లు కరువు ఉన్నాయా..? మనకు తిట్టరాదా..? ఇయ్యాల మొదలు పెడితే రేపటి దాకా తిట్టొచ్చు. మనం ఆప ని చేస్తలేం. మన విషయం చెప్పుకుంటున్నాం. దయచేసి మీరందరూ ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ పేర్కొన్నారు.

జనగాంలో మొరిగిపోయిన కుక్క ఏం చేసిందో తెలుసా..? మండిపడ్డ సీఎం కేసీఆర్

జనగాం : కాంగ్రెస్ పార్టీ నాయకులపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కలు మస్తు మొరుగుతయ్.. దాన్ని లెక్క పెట్టొద్దు.. ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. జనగాం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

తెలంగాణ ఉద్యమంలో ఎవ్వడు లేడు. ఇవాళ వచ్చి మాట్లాడుతుండ్రు కాంగ్రెసోళ్లు. యెన్కటికి ఎవడో అన్నడట.. వంటలన్నీ మీరు వండి తయారు పెట్టుర్రి. యాలకు నేను వచ్చి వడ్డిస్తా అన్నడట. తెలంగాణ కోసం కొట్లాడింది ఎవడు..? ఉద్యమం మొదలుపెట్టింది ఎవడు..? ప్రాణాలకు తెగించి, పేగులు తెగేదాకా జై తెలంగాణ అని నినదించి తెలంగాణ సాధించినోడు ఎవడు.?సాధించిన తెలంగాణను దేశంలో నవంబర్ చేసింది ఎవడు..? 24 గంటల కరెంట్ తెచ్చినోడు ఎవడు..? ప్రతి ఇంటికి మంచినీరు తెచ్చినోడు ఎవడు..? పంటలకు సాగునీరు తెచ్చినోడు ఎవడు..? యాలకు ఇప్పుడొచ్చి వడ్డన చేస్తాం అంటారా..? సాయి సంసారి లచ్చి దొంగ అని లఫాంగా మాటలు మాట్లాడకుంటూ. కాకరకాయ తోకరకాయ మాటలు మాట్లాడుకుంటూ.. ఎవర్నీ గోల్ చేస్తరు నాకు అర్థం కాదు. మనం గీడ అంత పిచ్చి పోసిగాళ్లం ఉన్నామా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.

ఈ దేశంలో తిట్లు కరువు ఉన్నాయా..? మనకు తిట్టరాదా..?

రాజేశ్వర్ రెడ్డి రందీ పడుతుండు. ఎవడో జనగాం వచ్చి వర్లిపోయిండట. కుక్కలు మస్తు మొరుగుతాయి. దాన్ని లెక్క పెడుతామా..? జనగాంలో మొరిగిపోయిన కుక్క ఏం చేసిందో తెలుసా. రైఫిల్ పట్టుకుని ఎవడ్రా తెలంగాణ ఉద్యమం చేసేదని కరీంనగర్ మీదకు పోయిండు. ఆ రోజు నుంచి ప్రజలు రైఫిల్ రెడ్డి అని పేరు పెట్టిండ్రు. వీళ్లు వచ్చి మాట్లాడుతాం అంటే కనీసం సిగ్గుండాలి. ఆంధ్రోళ్ల బూట్లు మోసుకుంటూ ఉండి, ఆ రోజు చంద్రబాబుకు చెంచాగిరి చేసుకుంటూ ఉండి.. ఆనాడు పేగులు తెగేదాకా కొట్లాడిన రాజేశ్వర్ రెడ్డిని, తెలంగాణ ఉద్యమకారులను, వాళ్లందరికి నాయకత్వం వహించి ఆమరణదీక్ష పట్టిన కేసీఆర్‌ను తిడుతుంటే ఇది మర్యాదానా..? ఇదే కాదు కేసీఆర్‌కు పిండం పెడుతా అంటడు. ఎవరికి పిండం పెట్టాల్నో మీరు నిర్ణయించాలి. ఇది మర్యాదానా..? ఇది రాజకీయం అంటారా..? ఇట్ల సభ పెట్టుకుని నీ పార్టీ పాలసీ చెప్పుకో. గెలిచేటోడు చేస్తడా.. ఈ పని, డిపాజిట్లు పోయి ఓడిపోతామని భయపడేటోడే ఈ మొరుగుడు మొరుగుతరు అంతే కదా. తిట్టాలంటే ఈ దేశంలో తిట్లు కరువు ఉన్నాయా..? మనకు తిట్టరాదా..? ఇయ్యాల మొదలు పెడితే రేపటి దాకా తిట్టొచ్చు. మనం ఆప ని చేస్తలేం. మన విషయం చెప్పుకుంటున్నాం. దయచేసి మీరందరూ ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ పేర్కొన్నారు.

బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్సిన..

కాంగ్రెస్ హయాంలో చెరువుల్లో నీళ్లు కనబడకపోయేది. చాలా భయంకరమైన పరిస్థితి. బచ్చన్నపేట మండల కేంద్రం నుంచి పోతున్నాం.. కారు ఆపి మాట్లాడుతున్నాను. మొత్తం ముసలోళ్లు ఉన్నారు. యువకులు లేరా అని అడిగాను. 9 ఏండ్ల నుంచి కరువు.. బతుకపోయారు అని చెప్పారు. మూడు నాలుగు కిలోమీటర్ల నుంచి మంచినీళ్లు ఎడ్ల బండి మీద తెచ్చుకుంటున్నాం. ఏడేండ్ల నుంచి చెరువు ఎండిపోయింది. చుక్క నీరు లేదు. బతుకలేని పరిస్థితి ఉందని చెప్తే ఏడ్సిన.. నాకే దుఃఖం వచ్చింది. ఇదేం గోస తెలంగాణకు. కృష్ణా, గోదావరి జీవనదుల మధ్య ఉండి ఇంత అన్యాయానికి గురైతే ఏ జాతి అయినా ఊరుకుంటదా.? అని బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్సిన. తెలంగాణ వచ్చిన తర్వాత 10 ఏండ్ల నుంచి బచ్చన్నపేట చెరువు నిండే ఉంటుంది అని కేసీఆర్ తెలిపారు.

# ధరణి ముద్దు.. పట్వారీ వ్యవస్థ వద్దు.

ధరణి కూడా 90 శాతం మంచిగా ఉన్నది. ఆ పది శాతం కూడా సరి చేసుకుందాం. పాత పట్వారీ వ్యవస్థ వద్దు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

కేసీఆర్ రాకతో కామారెడ్డి రూపురేఖలు మారిపోతాయి..

ఎన్నటికైనా మనోడు మనోడు అయితడు.. మందోడు మందోడు అయితడు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ రాహుల్, మోదీకి ఉంటదా..? మరి మనోడిని గెలిపించుకుందామా..? లేకపోతే ఢిల్లీ వాళ్లను నెత్తి మీద పెట్టుకుందామా..? ఆలోచించండి. కామారెడ్డికి వస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించండి. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయి. కేసీఆర్ వచ్చిండు అంటే బ్రహ్మాండమైన అభివృద్ధి ప్రతి గ్రామంలో జరుగుతుంది. మీ పొలాలకు కాళేశ్వరం నీళ్లు వస్తాయి. ఇప్పటికే కాళేశ్వరం జలాలు మంచిప్ప దాకా వచ్చాయి. రాబోయే ఏడాదిలో మీదాకా తీసుకొచ్చే బాధ్యత నాది. మీ అందరి ఆశీర్వాదం కేసీఆర్‌కు ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ హయాంలో వడ్ల రాశులు కనిపించాయా..?

పెద్దమల్లారెడ్డికి వస్తుంటే వడ్లు కుప్పలు కుప్పలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో ఇట్ల వడ్ల రాశు లు కనిపించాయా..? గతంలో కరెంట్ కష్టాలు ఉండే. అన్ని మంచిగా చేసుకుంటుంటే ఇవాళ కాంగ్రెసోళ్లకు మనసున పడుతలేదు. మళ్లా ఆగం చేసేందుకు యత్నిస్తున్నారు. ఈ రెండు టర్మ్‌ల్లో మంచి పనులు చేసుకున్నాం. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులను పట్టించుకోలేదు. గతంలో పెన్షన్లు ఇవ్వకపోతే కాంగ్రెసోడిని అడిగినోడు లేడు. చేసింది లేదు. ఇవాళ ఇచ్చేతోని తిడుతున్నారు. నడిచే ఎద్దునే పొడుస్తం కానీ దున్నుపోతును పొడవం కదా అంటున్నారు. మీకు కూడా వస్తాయి పెన్షన్లు, తెల్ల కార్డులు వస్తాయి. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు వస్తడట. అట్ల కేసీఆరే మీ దగ్గరికి వచ్చిండు కామారెడ్డికి. అన్నీ మీకు సౌలత్‌లు అవుతాయి. కాని పనేమీ ఉండదు. కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దు అని కేటీఆర్ సూచించారు.

# ఉల్లంఘనులపై సీ-విజిల్

**571 ఫిర్యాదుల స్వీకరణ.. వంద నిమిషాల్లో పరిష్కారం**

**యాప్ వినియోగంపై విస్తృత స్థాయిలో అవగాహన**

**హైదరాబాద్, నవంబర్ 18 (అక్షరం న్యూస్)**

సాధారణంగా ఎన్నికలు అనగానే ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు రాజకీయ పార్టీలు ఉపక్రమిస్తుంటాయి. కానీ, ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో ఉల్లంఘనలు తప్పించుకోవడానికి వీల్లేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలుకు భారత ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. ఉల్లంఘనులపై ఉక్కుపాదం మోపుతున్నది. ఇప్పటి వరకు 571 ఫిర్యాదులు రాగా, వాటన్నింటినీ వంద నిమిషాల్లో పరిష్కరించడం జరిగిందని ఎన్నికల అధికారులు శనివారం తెలిపారు. సీ-విజిల్ యాప్ వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని, బస్ షెల్టర్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద, మెట్రో పిల్లర్స్, మెట్రో మధ్యలో ఉండే బోర్డుపై అవగాహన కల్పిస్తున్నారు.

ఉల్లంఘన అంశాలు..

ఓట్ల కోసం అభ్యర్థులు వారి అనుచరులు భౌతికంగా, మానసికంగా భయాందోళనకు గురి చేయడం

బహిరంగ ప్రదేశాల్లో విద్వేషపూరిత ప్రసంగాలతో ఓటర్లను రెచ్చగొట్టడం

ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం పంపిణీ

ప్రచార గడువు ముగిసిన తర్వాత సైతం స్టీకర్లు, ప్రలోభాల్లో భాగంగా వస్తువులు, సామగ్రి పంపిణీ

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో బాధ్యతారాహిత్యం

ఎన్నికల ప్రచార నిబంధనలు ఉల్లంఘన

ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని ఏదైనా ఒక అంశంపై జరిగినా ఫిర్యాదు చేయొచ్చు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారితనం పెరిగేందుకు దోహదపడిన వారు అవుతారని అధికారులు పేర్కొన్నారు.

ఫిర్యాదు చేయండిలా

సీ-విజిల్ యాప్‌ను ఈ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రంగా వినియోగించుకోవచ్చు. ఈ యాప్ వినియోగంలో భాగంగా తొలుత గూగుల్ లేదా ప్లేస్టోర్‌లో సీ-విజిల్ యాప్ అని టైపు చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఉన్న చోట నుంచే ఫోన్ ద్వారా ప్రక్రియ చేపట్టవచ్చు. ఉల్లంఘనులకు సంబంధించిన చిత్రాలను తీసి ఫిర్యాదు చేస్తే చాలు. ఈ సమయంలో ఫిర్యాదు చేసే వ్యక్తి తమ వివరాలను నమోదు చేయాల్సిన అవసరం లేదు. వారి వివరాలు గ్రూప్‌లో ఉంటాయి. ఫిర్యాదుకు సంబంధించిన ఫొటో కానీ రెండు నిమిషాల నిడివితో ఉన్న వీడియోలు కానీ, యాప్‌లో డౌన్‌లోడ్ చేయాలి. వంద నిమిషాల్లో సమస్యను పరిష్కరిస్తారు. పరిష్కరించిన తర్వాత సంబంధిత ఫిర్యాదుదారుడి ఐడీకి పంపిస్తారు.

సమస్యకు పరిష్కారం

రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో పాటు సాధారణ ప్రజలు చేసిన ఫిర్యాదు ఐదు నిమిషాల్లో జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలోని మానిటరింగ్ సెల్‌కు వెళ్తుంది. అక్కడి నుంచి ఐదు నిమిషాల్లో క్షేత్రస్థాయి పరిశీలనలోని ఎంసీసీ, ఫ్లయింగ్ స్కాడ్‌లకు చేరుతుంది. వారు 15 నిమిషాల్లో క్షేత్రస్థాయి విచారణ చేస్తారు. ఆ నివేదికను 30 నిమిషాల్లో రిటర్నింగ్ అధికారికి వెళ్లేలా చూస్తారు. దానిని రిటర్నింగ్ అధికారి 45 నిమిషాల్లో పరిశీలిస్తారు. అక్కడ నిర్ధారణ కాకపోతే ఫిర్యాదు జిల్లా ఎన్నికల అధికారి పరిష్కరిస్తారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుకు వంద నిమిషాల్లోనే పరిష్కారం చూపుతారు.

# మూడు గంటల కాంగ్రెస్ కావాలా? 24 గంటల బీఆర్ఎస్సా?

**బోధన్/మాక్లూర్/నందిపేట్, నవంబర్ 18:**

కాంగ్రెస్ పాలన వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని, ఒకనాడు రైతులు కరెంట్ కోసం ఎంతో గోస పడ్డారని, మళ్లీ ఆ కష్టాలు రాకూడదని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 3 గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలో, 24 గంటల కరెంటిచ్చి రైతులను ఆదుకొనే బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించాలని సూచించారు. 'కాంగ్రెసోళ్లు కొత్తకొత్త మ్యానిఫెస్టోలతో వస్తున్నారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఆ రాష్ట్రంలో 3-4 గంటల కరెంట్ కూడా ఇవ్వటం లేదు. ఆ సమయంలోనూ 20 నుంచి 30 సార్లు ట్రిప్ అవుతున్నది. ఇలా కరెంట్ ఇస్తే మన రైతులు బతుకుతారా? ఈ ట్రిప్పుల కరెంటు తిప్పలు మనకొద్దు' అని పిలుపునిచ్చారు.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉచిత కరెంట్ అంటూ ఉత్తుత్తి కరెంట్ ఇచ్చారని, ఏ రాత్రి వస్తుందో తెలియని కరెంట్ కోసం రైతులెందరో బావుల దగ్గర, పాములు, తేళ్లు కుట్టి ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తుచేశారు. శనివారం నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించిన హరీశ్‌రావు.. బోధన్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ నియోజకవర్గాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో ప్రసంగించారు. 'కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్ ఇస్తే మూడు ఎకరాలు పారుతాయని అంటున్నాడు. మరి 3 గంటల కరెంట్ సరిపోతుందా? బీఆర్ఎస్ పాలనలో కరెంట్‌తో పాటు రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నాం. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుతున్నాయి. పండిన ప్రతి గింజను కొంటున్నాం. కాంగ్రెస్‌కు ఓటేసి కర్ణాటక లెక్క ఆగమాగం కావొద్దు' అని ఓటర్లను కోరారు.

ముస్లింల అధోగతికి కాంగ్రెస్సే కారణం

ముస్లింల పేదరికానికి 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనే కారణమని, ఆ పార్టీ పాలనలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ఎలాంటి కృషి జరగలేదని హరీశ్‌రావు విమర్శించారు. కొద్దిసేపు ఉర్దూలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ సెక్యులర్ లీడర్ అని, బీఆర్ఎస్ పాలనలో ఎక్కడా మతకలహాలు జరగలేదని అన్నారు. మైనార్టీ పిల్లల విద్య కోసం 204 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేశామని, విదేశాల్లో చదువు కోసం రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. 10 వేల మంది ఇమామ్‌లకు నెలకు రూ.5 వేలు చొప్పున ఇస్తున్నామని, మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సహాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల కోసం పని చేస్తున్న ఎమ్మెల్యేలు షకీల్, బిగాల గణేశ్‌గుప్తా, జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మన బతుకులను రిస్క్‌లో పెట్టొద్దు

అరవై ఏండ్ల పాలనతో మనల్ని ఆగం జేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం మళ్లీ కొత్తకొత్త హామీలతో ముందుకు వస్తున్నదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేసి రిస్క్ తెచ్చుకోవద్దని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఓట్లు వేయించుకొని ఢిల్లీలో కూర్చుంటారని, బీఆర్ఎస్ పార్టీ మన ఇంటి పార్టీ అని ఎప్పుడూ తెలంగాణలోనే ఉండి ప్రజలకు సేవలందిస్తుందని వివరించారు. గ్యారెంటీలతో కర్ణాటక ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక రాహుల్‌గాంధీ జాడలేడు, ప్రియాంక గాంధీ పత్తా లేదని, అక్కడి ప్రజలు లబోదిబోమంటున్నారని వెల్లడించారు.

కేసీఆర్ అంటే ప్రజలకు నమ్మకం

కేసీఆర్ అంటే ఒక నమ్మకమని, ప్రజలకు కేసీఆర్ పట్ల విశ్వాసముందని, ప్రతి ఒక్క హామీని కూడా కేసీఆర్ అమలుచేశారని హరీశ్‌రావు అన్నారు. ఓట్ల కోసం, ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన మ్యానిఫెస్టో ఝూటా మ్యానిఫెస్టో అని ధ్వజమెత్తారు. ఆ మ్యానిఫెస్టోను నమ్మితే కర్ణాటక ప్రజలకు పట్టిన గతే మనకూ పడుతుందని హెచ్చరించారు. బీడీ కార్మికులను పరేషాన్ చేస్తూ కాంగ్రెస్ పుర్రె గుర్తు పెడితే, బీజేపీ జీఎస్టీ తెచ్చిందని గుర్తుచేశారు. ఇండియాటుడే సర్వేలో కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని స్పష్టమైందని పేర్కొన్నారు.

# ఫైనల్ ఫైట్

సమక్షంలో జరుగనున్న మెగా ఫైనల్లో రోహిత్, కోహ్లీ, షమీ జోరు కొనసాగించాలని చూస్తుంటే.. భారీ జనసందోహాన్ని నోరు మూపించడంలో వచ్చే కిక్కే వేరని ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్ మాటల యుద్ధానికి తెరలేపాడు.

రెండు దశాబ్దాల క్రితం 2003లో ఆస్ట్రేలియాతో జరిగిన వరల్డ్‌కప్ ఫైనల్లో పరాజయం పాలైన భారత్.. ఈ సారి పట్టు వదల కూడదని చూస్తుంటే.. గత మ్యాచ్‌ల్లో కనబర్చిన పోరాట పటిమను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆసీస్ భావిస్తున్నది! బలాబలాల పరంగా సమ ఉజ్జీలుగా కనిపిస్తున్న ఇరు జట్ల మధ్య సమరంలో మరి విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి!

భారత్, ఆస్ట్రేలియా ప్రపంచకప్ ఫైనల్లో తలపడటం ఇది రెండో సారి

భారత్‌కు ఇది నాలుగో వరల్డ్‌కప్ ఫైనల్. 1983, 2011లో విజేతగా నిలిచిన టీమ్‌ఇండియా.. 2003లో రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

అహ్మదాబాద్: పుష్కర కాలం తర్వాత సొంతగడ్డపై జరుగుతున్న ప్రతిష్ఠాత్మక వన్డే ప్రపంచకప్‌లో ట్రోఫీని ముద్దాడేందుకు టీమ్‌ఇండియా ఒక్క అడుగు దూరంలో నిలిచింది. టోర్నీ ఆసాంతం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న రోహిత్ సేన ఆదివారం అహ్మదాబాద్‌లోని ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియంలో జరుగనున్న వరల్డ్‌కప్ ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఇప్పటి వరకు అత్యధికంగా ఆసీస్ ఐదుసార్లు ప్రపంచకప్ నెగ్గితే.. భారత్ రెండు సార్లు ట్రోఫీని ముద్దాడింది. మరి ఈ సారి టీమ్‌ఇండియా హ్యాట్రిక్ కొడుతుందా.. లేక ఆసీస్ సిక్సర్ దంచుతుందా చూడాలి. ఈ మెగాటోర్నీలో ఆడిన పది మ్యాచ్‌ల్లోనూ భారత్‌కు పరాజయం అన్నదే ఎదురుకాకపోగా.. టోర్నీ ఆరంభంలో రెండు మ్యాచ్‌లు ఓడిన తర్వాత ఆసీస్ పడి లేచిన కెరటంలా ఉవ్వెత్తున ఎగిసి వరుసగా ఎనిమిది మ్యాచ్‌లు నెగ్గింది.

లీగ్ దశలో ఇరు జట్ల మధ్య జరిగిన పోరులో భారత్ విజయం సాధించగా.. దానికి బదులు తీర్చుకోవాలని కంగారూలు కాచుకు కూర్చున్నారు. భారత జట్టు విశ్వ విజేతగా నిలువాలని దేశ వ్యాప్తంగా యజ్ఞాలు, హోమాలు సాగుతున్నాయి. 1983 ప్రపంచకప్‌లో కపిల్‌దేవ్ సేన భారత్‌కు తొలి విశ్వ కప్పు అందించగా.. పన్నెండేండ్ల క్రితం 2011లో ధోనీ సారథ్యంలోని టీమ్‌ఇండియా రెండోసారి ట్రోఫీ చేజిక్కించుకుంది. ఇప్పుడు ఆ అమృత ఘడియలకు ఒక్క విజయం దూరంలో ఉంది. గత రెండు వన్డే ప్రపంచకప్‌లలో సెమీఫైనల్లో వెనుదిరిగిన టీమ్‌ఇండియా ఈ సారి కప్పు కొట్టేందుకు సమాయత్తంగా ఉంది. బ్యాటింగ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ జట్టుకు మెరుపు ఆరంభాలను ఇస్తుండగా.. శుభ్‌మన్ గిల్ మంచి టచ్‌లో ఉన్నాడు. ఇక టోర్నీలో అత్యధిక పరుగుల వీరుడు విరాట్ కోహ్లీ ఫుల్ ఫామ్‌లో ఉండగా.. మిడిలార్డర్‌లో శ్రేయస్, రాహుల్ కీలకం కానున్నారు.

సూర్యకుమార్ భారీ ఇన్నింగ్స్ బాకీ ఉండగా.. అతడికి అవకాశం రాకుండా టాపార్డరే పని ముగించాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే.. లేటుగా జట్టులోకి వచ్చిన షమీ ఫుల్ జోష్‌లో ఉంటే.. బుమ్రా, సిరాజ్ అతడికి సహకరిస్తున్నారు. పిచ్ స్పిన్‌కు సహకరిస్తే.. కుల్దీప్, జడేజా నుంచి ప్రత్యర్థులకు తిప్పలు తప్పకపోవచ్చు. మరోవైపు పోరాటానికి మారుపేరైన ఆస్ట్రేలియా కూడా బలంగా ఉంది. వార్నర్, హెడ్, మార్ష్, స్మిత్, లబుషేన్, మ్యాక్స్‌వెల్ రూపంలో వారికి శత్రు దుర్భేధ్యమైన బ్యాటింగ్ లైనప్ ఉంది. కెప్టెన్ కమిన్స్‌తో పాటు స్టార్క్, హాజిల్‌వుడ్, జాంపాను ఎదుర్కోవడం శక్తికి మించిన పనే.

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, కోహ్లీ, శ్రేయస్, రాహుల్, సూర్య, జడేజా, షమీ, బుమ్రా, కుల్దీప్, సిరాజ్.

ఆస్ట్రేలియా: కమిన్స్ (కెప్టెన్), వార్నర్, హెడ్, మార్ష్, స్మిత్, లబుషేన్, మ్యాక్స్‌వెల్, ఇంగ్లిస్, స్టార్క్, హాజిల్‌వుడ్, జాంపా.

# ఎన్నికలకు పకడ్బందీ భద్రత

**హైదరాబాద్, నవంబర్ 18 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ సారి లక్ష మందికిపైగా భద్రతా సిబ్బందిని వినియోగించనున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి వందకు పైగా కేంద్ర బలగాలు రాగా.. మిగిలిన బలగాలు నేడో రేపో వచ్చే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో అక్కడి సిబ్బందిని తెలంగాణకు రప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలకు ఈసారి 375 కంపెనీలను వినియోగిస్తున్నారు. ఒక్కో కంపెనీకి 60-80 మంది చొప్పున సుమారు 25 వేల మంది ఉంటారు.

గత ఎన్నికల కోసం పొరుగు రాష్ట్రాల నుంచి మొత్తం 18 వేల మందికిపైగా పోలీసులను బందోబస్తు తీసుకున్నారు. ఈసారి ఆ సంఖ్యను 25 వేలకు పెంచారు. వీరిలో హోంగార్డు నుంచి, కానిస్టేబుల్ స్థాయి అధికారులు, వారిని ముందుండి నడిపించే ఎస్పీ స్థాయి అధికారులు సైతం తెలంగాణకు రానున్నారు. వీరికి తోడు రాష్ట్రంలో ఉన్న 65 వేలకు పైగా ఉన్న పోలీసులు, 18 వేల మందికిపై హోంగార్డు సిబ్బందిని మొత్తం కలిపి 50 నుంచి 60 వేల వరకు తెలంగాణ పోలీసుల శాఖ ఎన్నికల విధుల్లోకి తీసుకోనున్నది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల సిబ్బంది, మన పోలీసుల మొత్తం కలిపి సుమారు లక్ష మందికిపైగా భద్రతతో ఎన్నికలను నిర్వహించనున్నారు.

# ఐటీలో మనమే మేటి

**హైదరాబాద్, నవంబర్ 18 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ అభివృద్ధిలో ఐటీ కారిడార్ అత్యంత కీలకమైంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఐటీ కారిడార్‌లోని ప్రాంతాల పరిస్థితి ఏమవుతుందోనన్న ఆందోళన ఉండేది. అలాంటిది రాష్ట్రం ఏర్పాటైన తర్వాత వచ్చిన ప్రభుత్వం ఐటీ రంగం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. దాని ఫలితంగానే దేశ సిలికాన్ వ్యాలీగా ఉన్న బెంగళూరును మించిపోయేలా ఇక్కడ ఐటీ రంగం దినదినాభివృద్ధి చెందుతున్నది. ఐటీ కారిడార్ అంటే కేవలం ఐటీ కంపెనీల కార్యాలయాలే కాదు. పక్క పక్కనే నివాస భవనాలు, ఐటీ కంపెనీల కార్యాలయాలు. వాక్ టు వర్క్ అనే భావనతో రూపుదిద్దుకున్న ఐటీ సెజ్‌లు హైదరాబాద్ అభివృద్ధికి నమూనాలుగా మారాయి.

ఐటీ కారిడార్‌లో నివాసం ఉంటున్న ప్రజలు ఊహించిన రీతిలో అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం తీసుకున్న ప్రణాళికలే ప్రధాన కారణం. ఇవే ఇప్పుడు ఐటీ కారిడార్‌లోని శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, కూకట్‌పల్లి నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపునకు దోహదం చేసేలా ఉంటున్నాయి. ఇంటింటి ప్రచారం చేస్తున్న పార్టీ అభ్యర్థులకు స్థానికుల నుంచి వస్తున్న సానుకూల స్పందనే ఇందుకు నిదర్శనంగా పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లోని కంపెనీల్లో పని చేస్తున్న ఐటీ ఉద్యోగుల నివాసాలు ఇదే ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వ పనితీరు పట్ల ఐటీ ఉద్యోగులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

గేటెడ్ కమ్యూనిటీల్లో అభివృద్ధిపైనే ప్రధానంగా చర్చ

ప్రస్తుతం నగరంలోనే కాకుండా రాష్ట్రమంతా ఎన్నికల వాతావరణమే ఉండటంతో ప్రజలు గెలుపు ఓటములపైనే ప్రధానంగా చర్చించుకుంటున్నారు. ఏ పార్టీ ఏం చేసింది? ఏ అభ్యర్థి ఎలాంటి వారు? సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న అభ్యర్థి ఎలాంటి అభివృద్ధి చేశాడనే అంశాలను బస్తీలు, కాలనీల్లోనే కాకుండా ఐటీ కారిడార్‌లో అత్యధికంగా ఉన్న గేటెడ్ కమ్యూనిటీల్లోనూ వీటిపైనే చర్చించుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా కేవలం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.9వేల కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరికెపూడి గాంధీ పేర్కొంటున్నారు.

అదే విధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రాంతాలైన నార్సింగి, మణికొండ, కోకాపేట, గండిపేట ప్రాంతాల్లో ఐటీ కంపెనీలతో పాటు నివాస ప్రాంతాలు భారీ సంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల్లో గత తొమ్మిదిన్నరేండ్లలో గణనీయమైన అభివృద్ధి జరగడం, ఈ ప్రాంత రూపురేఖలు ఒక్కసారిగా మారిపోవడంతో స్థానిక ప్రజలు ప్రభుత్వ పనితీరు వల్లే ఇదంతా సాధ్యమైందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజలు అడగకపోయినా ఐటీ కారిడార్‌లో పదుల సంఖ్యలో లింకు రోడ్ల అభివృద్ధిని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు.

ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో ఐటీ కారిడార్‌లోని నివాస ప్రాంతాల్లోనూ మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వడంతోపాటు వాటిని సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చిన విషయాన్ని గేటెడ్ కమ్యూనిటీల్లో నివాసం ఉంటున్న వారు చర్చించుకుంటున్నారు. ఇలా రెండు నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి ఊహించని రీతిలో జరగడంతో ప్రభుత్వం పట్ల అత్యంత సానుకూలతను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ ఇదే ప్రభుత్వం వస్తేనే మరింతగా అభివృద్ధి జరుగుతుందనే అంశంపైనే కాలనీ సంక్షేమ సంఘాలు తమ అంతర్గత సమావేశాల్లోనూ చర్చించుకుంటూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తున్నారు.

# సప్తద్వార శ్రీనివాసమ్ దేవాలయ శంకు స్థాపనోత్సవము

**శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో**

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 18**

చర్ల గ్రామం చరితార్థం కాబోతున్నది. సప్త గిరీశుడు సర్వదేవతా సర్వ దేవతాసార్వభౌముడు అయిన శ్రీనివాసుడు మన చర్ల ను శ్రీనివాసమ్ గా చేసుకోబోతున్నాడు. ఆ ఏడుకొండలవాడు ఏడు గుమ్మాల వాడిగా మన గ్రామంలో కొలువు దీరబోతున్నాడు. ఏడు కొండలను ఏడు ద్వారాలుగా చేసుకొని మన చర్ల ను సప్తద్వార శ్రీనివాసమ్ గా అనుగ్రహించబోతున్నాడు. తిరుమల క్షేత్రం వెయ్యేళ్ళ నుండి యతిరాజులైన శ్రీ భగవద్రామానుజుల ద్వారా ఏ విధంగానైతే దివ్య వైభవంతో విరజిల్లుతుందో అదే సంప్రదాయ పరంపరకు చెందిన యతీశ్వరుల సమక్షంలో మన చర్ల శ్రీనివాసమ్ కూడా సుప్రతిష్ఠతం కాబోతున్నది. ఆ చారిత్రాత్మక సంఘటనకు శుభారంభం 19 నవంబర్ 2023 ఆదివారం నాడు ఆ శ్రీనివాసుని దివ్య నక్షత్రమైన శ్రావణం నక్షత్రం లోనే శంకు స్థాపనోత్సవం జరుగుచున్నది. ఈ ఆలయ శుభారంభానికి తెలుగునాట కల సుప్రసిద్ధ శ్రీ విష్ణు క్షేత్రముల నుండి అర్చక పండితులు విచ్చేసి ఈ వైదిక కార్యాన్ని నిర్వహించబోతున్నారు. ఇది ఒక అద్భుతమైన శుభదినం. కావున యావన్మంది భక్తులు ఈ శంకుస్థాపన ఉత్సవానికి విచ్చేసి ఏడు కొండల వాడి దివ్యానుగ్రహ పాత్రులై తరించ గోరుతున్నారు. 19 నవంబర్ 2023 ఆదివారం ఉదయం ఐదు గంటల నుండి మంగళవాద్యం మంగళ తోరణం ఆరాధన మంగళ శాసనం ఉంటాయి. ఏడు గంటల నుండి విష్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం మూర్తి కుంభ ఆరాధన వాస్తు పూజ వాస్తు హోమం వంటి కార్యక్రమాలను నిర్వహించి తొమ్మిది గంటల నలభై నిమిషాలకు యంత్ర స్థాపన శంకుస్థాపన మహా పూర్ణాహుతి వేద ఆశీర్వచనం శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి అనుగ్రహ భాషనములచే ఈ కార్యక్రమంలో నిర్వహించబడతాయి. కావున యావన్మంది భక్తులు విచ్చేసి సప్తద్వార శ్రీనివాసమ్ శంకు స్థాపనోత్సవమును విజయవంతం చేయగలరు. అనంతరం భగవత్ ప్రసాదముగా అన్నదాన



కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని సప్తద్వార శ్రీనివాసమ్ క్షేత్ర నిర్మాణ కమిటీ వారు తెలియజేశారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం.

**-3వ రోజు అయిజ పట్టణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు**
**-మా గుర్తు కారు మా కాబోయే ఎమ్మెల్యే విజయుడు.**
**-పట్టణ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసుకుందాం.**
**-కారు గుర్తుకు ఓటేద్దాం.**
**-అయిజ మున్సిపాలిటీ పరిధిలో జోరుగా సాగుతున్న ప్రచారం.**







**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్18/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం. 3వ రోజు అయిజ పట్టణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు. మా గుర్తు కారు మా కాబోయే ఎమ్మెల్యే విజయుడు. పట్టణ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసుకుందాం. కారు గుర్తుకు ఓటేద్దాం. అయిజ మున్సిపాలిటీ పరిధిలో జోరుగా సాగుతున్న ప్రచారం. అయిజ పట్టణంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సూచన మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా వైస్ చైర్మన్ మాల నర్సింహులు,కౌన్సిలర్స్ సీఎం సురేష్ మల్లికార్జున్ రెడ్డి శ్రీమ సువర్ణ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు,నాయకులు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు.తరపున కారు గుర్తుకు ఓటేయమని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 1,11,12 వార్డులో
కారు గుర్తు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని మహిళలను యువకులను ముసలివారిని కోరుతూ కారు గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రచారం లో జోరుగా ప్రచారం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ నర్సింహులు, చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, సీఎం సురేష్,సువర్ణ మల్లికార్జున్ రెడ్డి,చాకలి నర్సింహులు, పూజారి వెంకటేష్, జులేక బేగం (ఖాజా),సుర్ణమ్మ,(ఆంజనేయులు) శశికల,రణమ్మ,శ్రీరాములు, విజయలక్ష్మీ,బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మైబు పాషా,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగు శ్రీధర్,మేకల నాగిరెడ్డి,పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,
నేస వెంకటేష్, చందు, మాజీ వైస్ చైర్మన్ నగన్న గౌడ్,మాజీ కౌన్సిలర్స్ జయన్న, మురళి,లక్ష్మన్నా,గజ్జి దేవరాజు,మౌలా, వేమరెడ్డి, అంజిబాబు, నాయకులు, రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు,పెద్దఎత్తున పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమాన్ని చూసి మరోసారి ఆశీర్వదించండి.

**-ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి జ్యోతి.**



**హనుమకొండ/అత్మకూర్,నవంబర్ 18,అక్షరం న్యూస్,**

బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని మరోసారి గెలిపించాలని వారి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో గడప గడపన తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ...ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న బీఆర్ఎస్ కు మరోసారి పట్టంకడితే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బీఆర్ఎస్తోనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో పరకాల నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షకార్యదర్శి లెతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, వైస్ ఎంపిపి రేవూరి సుధాకర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ ఎండి అంకుష్, టౌన్ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్, కుమారస్వామి, స్థానిక ఉప సర్పంచ్ వంగాల స్వాతి భగువాన్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా షటిల్ పోటీలకు ఎంపికైన రవీందర్

**- అభినందనలు తెలిపిన అధికారులు సిబ్బంది**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 18 అక్షరం న్యూస్:**

ఈ నెల 16,17 తేదీలలో రామగుండము-1 ఏరియా లో నిర్వహించిన కంపెనీ స్థాయి షటిల్ పోటీల్లో ఆర్జీ-3 ఏరియా లోని ఎస్ %ఆ% పి.సి విభాగము లో సెక్యూరిటీ గార్డు గా విధులు నిర్వహిస్తున్న వేముల వీరేందర్ సింగిల్స్ విభాగంలో ప్రథమ బహుమతిని గెలిచి, కోల్ ఇండియా షెటిల్ పోటీలకు ఎంపికైనాడు.వచ్చే నెల మధ్య ప్రదేశ్ లో జరిగే కోల్ ఇండియా షటిల్ పోటీల్లో పాలుగొంటారు. అందుకు గాను సెక్యూరిటీ విభాగము అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## హమాలి సంక్షేమం కోసం నిర్వహించే బహిరంగ సభ విజయవంతం చేయాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**

**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-18(అక్షరం న్యూస్)**



ఈనెల 20వ తేదీన హమాలీ కార్మికుల మౌలిక సమస్యల పరిష్కారం కోసం హమాలి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనిరాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ ఆధ్వర్యంలో కార్మికులతో భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 5000 మంది హమాలి కార్మికులు ఉన్నారని ,వీరంతా సొసైటీ ,ఐకెపి కేంద్రాల్లో పని చేస్తున్నారన్నారు, వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు యినా ప్రమాద బీమా, వేతనం తదితర అంశాలపై ఈ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు ఈ బహిరంగ ర్యాలీ 20వ తేదీన సిరిసిల్లలో కొత్త బస్టాండ్ నుండి గాంధీ చౌక్ మీదుగా నిర్వహించడం జరుగుతుందని అనంతరం పద్మనాయక సంక్షేమ భవనంలో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లా ఎన్నికల కన్వీనర్ మంత్రి వెంకటస్వామి సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి హాజరవుతున్నారు అన్నారు ఇట్టి బహిరంగ సభకు హమాలీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## సింజెంట మొక్క జొన్న విత్తనాలతోనే రైతన్నకు భరోసా.

**-సింజెంట కంపెనీ వారి రైతు క్షేత్ర ప్రదర్శన -ఎస్ ఓ రంజిత్ కుమార్**





**మహబూబాబాద్ జిల్లా/గంగారం/నవంబర్ 18 (అక్షరం న్యూస్)**

గంగారం మండలం లో మడగూడెం గ్రామంలో సింజెంట మొక్కజొన్న సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో మండలంలోని %చీఖ%6110 విత్తన రకం పై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.మండలంలోని మడగూడ గ్రామానికి చెందిన యాప. సందయ్య అనే రైతు వేసిన %చీఖ%6110 విత్తన రకం పై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించగ ఈ యొక్క క్షేత్ర ప్రదర్శన కు 300మంది రైతులు హాజరైయ్యారు.ఈ సందర్భంగా సింజెంట సీడ్స్ కంపెనీ ఎస్ ఓ రంజిత్ కుమార్ మాట్లాడుతూ సింజెంట సీడ్స్ కంపెనీ ఎన్నో సంవత్సరాలుగా అధిక దిగుబడులను ఇచ్చే మేలైన అన్ని రకాల విత్తనాలను రైతులకు అందిస్తుందని అన్నారు. %చీఖ%6110 విత్తనం ఇతర విత్తనాలతో పోలిస్తే వర్షాకాలంలో నీటి ఎద్దడిని తట్టుకుంటూ,రైతులకు మేలైన బరువు గల గింజలను అందిస్తుందని, ఈ రకం విత్తనాలు వేసిన రైతులు అధిక దిగుబడి సాధించి అధిక లాభాలు పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమం లో, స్థానిక గ్రామ రైతు సోదరులు సింజెంట కంపెనీ ఎంప్లాయిస్ %చీని%30కుమార్, నాగరాజు, రాకేష్ వర్మ, సర్దార్ డీలర్లు గోగు.రవి, సారంగ పాణి, యాప వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి కూరగాయల వర్తక సంఘం మద్దతు



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 18 ౹ మండలంలోని కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు ప్రజా ధారణ పొందుతూ ముందుకు సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు మరియు ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలుపుతూ పార్టీలో జాయిన్ అవుతున్నారు. కూరగాయల వర్తక సంఘం యూత్ అధ్యక్షుడు పొనగంటి సాయికుమార్ శనివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్ల మండలానికి విచ్చేసిన పొదెం వీరయ్యను కలిసి కూరగాయల వర్తక సంఘం యూత్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతును తెలియజేస్తున్నాం అని కూరగాయల వర్తక సంఘం యూత్ అధ్యక్షుడు పొనగంటి సాయికుమార్ తెలిపారు. నవంబరు 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో మీ పవిత్రమైన అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో పొదెం వీరయ్యను గెలిపించాలని ఆయన యూత్ కు పిలుపునిచ్చారు.

## కవితక్క సభ స్థలం ను పరిశీలించిన ఏసీపీ తుల



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 18 అక్షర న్యూస్:**

సెంటినరీ కాలనీ వాణి సెకండరీ పాఠశాల గ్రౌండ్ ను శనివారం గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ నెల ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎమ్మెల్సీ, టీబీజీకేస్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కు మద్దతుగా ప్రచారానికి వస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ రావు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈయన వెంట మంథని సీఐ గడికొప్పుల సతీష్, రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్, పురుషోత్తం దివ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురు యువకుల చేరిక

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 18 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని పలువురు యువకులు బుద్దే ఉదయ్ యూత్ ప్రెసిడెంట్ వెంకటేష్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో మంథనిప్రాంతంలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారిని రామగిరి మండలం ఎన్నికల ఇంచార్జీ మద్దిపాటి శ్రీనివాస్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పుట్ట మధుకర్ కు అండగా నిలిచి ఆయన చేస్తున్న సేవల్లో తమవంతు సాయం అందిస్తామని, అలాగే రాబోయే ఎన్నికల్లో పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో పోరండ్ల శ్రీకాంత్, కారమ్ సంపత్, కిషోర్, సుద్దాల శ్రీకాంత్, అనిల్, ఉదయ్, మధు, ప్రసాద్, వెంకటేష్, దినేష్, తిరుపతి, వంశీ, బన్ను, మనోజ్, అనపర్తి రాకేష్, సుద్దాల వెంకటేష్, సురేష్, అక్షయ్‌లతో పాటు టిబిజికేస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, వైస్ ఎంపీపీకాపురబోయిన శ్రీదేవి, మండల అధ్యక్షుడు శెంఖేసి రవిందర్, రైతు బంధు అధ్యక్షుడు మేదర బాయిన కుమార్ యాదవ్,అల్లం తిరుపతి, భాస్కర్,రామారావు, సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.



## బీఆర్ఎస్ లో చేరికలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-18(అక్షరం న్యూస్)**



సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు కోటగిరి నాగరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి రామలక్ష్మణ పల్లె గ్రామానికి చెందిన వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ 16 మంది యువకులు మరికొందరు,బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరారు వారిని. గులాబీ కండువా కప్పి.. పార్టీలోకి బీ ఆర్ ఎస్ రామలక్ష్మణ పల్లె ఇంఛార్జీలు ఎంపీపీ జనగామ శరత్ రావు , రైతు బంధు కల్వకుంట్ల గోపాల్ రావు వారితో పాటు మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు కలకొండ కిషన్ రావు లు ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉందని పెద్ద సంఖ్యలో పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమన్నారు. వారి ఆశీర్వాదం, సూచనలు,సలహాలతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ ఎస్ లో చేరుతున్నరాని అన్నారు ఈ కార్యక్రమంలో రామలక్ష్మణ పల్లె బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు

## ముదిరాజుల అభివృద్ధి కేసీఆర్ తోనే

**కరీంనగర్/సైదాపూర్,నవంబర్18(అక్షరంన్యూస్):**



ముదిరాజుల అభివృద్ధి కేసీఆర్ తోనే అని ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు పెసరు కుమారస్వామి అన్నారు. ముదిరాజుల కోసం కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి మద్దతుగా నిలిచి హుస్నాబాద్ బిఆర్ఎస్ శాసనసభ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కి మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని,తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి ముదిరాజ్ మండలంలోని అమ్మనుగుర్తి గ్రామంలో నిర్వహించిన ముదిరాజుల సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ముదిరాజుల కొరకు మత్స్యకారుల కొరకు అమలు చేసిందని భవిష్యత్తులో ముదిరాజుల జీవితాలు బాగుపడాలంటే బారాసకు మద్దతు నివ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు రేగుల అశోక్ ముదిరాజ్,మండల ప్రధాన కార్యదర్శి గుళ్ళ అశోక్ ముదిరాజ్,అమ్మనగుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గోనెల కృష్ణ ముదిరాజ్,భారాస గ్రామ శాఖ అధ్యక్షులు గోనెల శ్రీనివాస్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం నాయకులు మత్స్యకారులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగడదాం.

-టిపిజెఏసి కరపత్రము విడుదల చేశారు.



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్18/అక్షరం న్యూస్:-
మండల పరిధిలోతెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ. టిపిజెఏసి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలము కరపత్రము విడుదల చేయడం జరిగింది. 2023 నవంబర్ 30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ పీపుల్స్ జెయింట్ యాక్షన్ కమిటీ పిలుపు. రాష్ట్ర సహజ వనరులను కొల్లగొడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ. ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగడదాం. దేశవ్యాప్తంగా కార్పొరేట్ అనుకూల విధానాలతో. పాసిస్టు స్వభావంతో విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి పార్టీ విస్తరణను రాష్ట్రంలో అడ్డుకుందాం. దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజలు సాగించిన ఉద్యమాలపై నిర్బంధాలను ప్రయోగించిన అక్రమ కేసులను బనాయించిన తట్టుకొని నిలబడదాం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ అస్తిత్వానికి రక్షణ అన్ని వర్గాలకు సామాజిక న్యాయం రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన ప్రజలకు జీవనోపాదుల మెరుగు అందరికీ సరైన ఆదాయం ఉచిత విద్య వైద్యం యువతకు ఉద్యోగాలు సాగు భూములకు నీళ్లు ఇవన్నీ మన ఆకాంక్షలుగా నిన్న దించం నినాదించాం సమరశీల ఉద్యమాలు అనంతమైన త్యాగాలం ఫలితంగా 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని 2014 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి అధికారం కట్టబెట్టాం. హామీలు అమలుకు ప్రభుత్వానికి సమయం సరిపోలేదని తన తీరు మార్చుకొని ప్రజలకు మేలు చేస్తుందని ఆశపడి మళ్లీ 2018లో రెండవసారి కూడా అధికారం అప్పచెప్పాము. కానీ బారాస ఉద్యమ పార్టీగా చెప్పుకొని రాజకీయ పార్టీగా మారింది ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తుంగలో తొక్కింది. పాల్గొన్న వ్యక్తులు సిఎల్పి విజయభాస్కర్,తెలంగాణ రైతాంగ సమితి జి గోపాల్ అయిజ నాయకులు భీముడు మధు గౌడ్ ఆంజనేయులు రామన్న తదితర రైతులు పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయి

ఎన్నికల్లో గులాబీ శ్రేణులు సత్తా చాటాలి.బి ఆర్ ఎస్ యువనేత వొడితెల ఇంద్రనీల్.





కరీంనగర్/సైదాపూర్,నవంబర్18(అక్షరం న్యూస్):
అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని,ఎన్నికల్లో గులాబీ శ్రేణులు సత్తా చాటాలని బిఆర్ఎస్ యువనేత వొడితెల ఇంద్రనీల్ అన్నారు.ఆయన మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సో రాజయ్య,ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ లు బిళ్ల వెంకటరెడ్డి సర్పంచులు,ఎంపిటిసిలు,బిఆర్ఎస్ నాయకులతో కలిసి మండలంలోని వెన్నంపల్లి,సోమారం, సైదాపూర్,దుద్దెనపల్లి గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ యువనేత ఇంద్రనీల్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు,బీఅర్ఎస్ కార్యకర్తలను ఉత్సాహపరిచారు.తన తండ్రి, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని,అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని, కేసిఆర్ చెప్పిందే చేస్తాడు, చేసేదే చెప్తాడు ఇప్పటివరకు సాగునీరు,త్రాగునీరు,విద్య, వైద్య రంగాలలో ఆకర్షణీయమైన పథకాలతో ముందుకు వెళుతున్నాం,అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని 2023 బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ,నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై వెయ్యాలని తెలుపుతూ యువనేత విస్తృతంగా గ్రామాలలో పర్యటించారు.

## మార్పు స్వచ్ఛంద సంస్థ రక్త దానం శిబిరం విజయవంతం

ప్రారంభించిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు.

ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)

మార్పు స్వచ్ఛంద సంస్థ, వైరా ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల నుంచి యువత స్వచ్ఛందంగా తరలి వచ్చి రక్త దానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఒక మహిళలతోసహా మొత్తం 40 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని, ప్రజలు విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని అన్నారు. సామాజిక బాధ్యతతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, కంబంపాటి సత్యనారాయణ, మాదినేని నాగరాణి, షేక్ ఆశ్రీఫ్, మల్లు మధులత, గుత్తికొండ వినోద్, కంచర్ల వీణాకుమారి, తాటిపల్లి సుదీర్, పులి నరేష్, శివకోటి విశ్వా, గరిడేపల్లి సాయి, ప్రశాంత్, రఘు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కారు దిగి చెయ్యి అందుకున్న ఎల్ఐసి ఉప్పలయ్య...

- కండువా కప్పి ఆహ్వానించిన మురళి నాయక్...



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 18/అక్షరం న్యూస్:-
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్ఐసి ఉప్పలయ్య తో పాటు గద్దల ప్రభాకర్,పందుల నాగేంద్రబాబు,పందుల అజిత్ తో పాటు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు శనివారం నాడు మానుకోట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మురళి నాయక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎల్ఐసి ఉప్పలయ్య మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకుల వైఖరి నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అందించే ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరిస్తానని తెలిపారు. మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మురళి నాయక్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి,దస్రునాయక్,దామరకొండ ప్రవీణ్,నాగేశ్వరరావు,సమ్మి గౌడ్,బండారు దయాకర్,నూకల వెంకన్న,విజేందర్,ఏర్పుల మహేందర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ విజయం సాధించాలి...

పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ ఆధ్వర్యంలో విజయకాంక్ష ర్యాలీ...

45 డివిజన్ కార్పొరేటర్, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్




ఖమ్మం /తల్లాడ నవంబర్ 18 ( అక్షరంన్యూస్)
వన్డే వరల్డ్ కప్ క్రికెట్ పోటీలో భారత్ విజయం సాధించాలని, ఇది 140కోట్ల భారతీయుల ఆకాంక్ష అని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, 45వ డివిజన్ కార్పొరేటర్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ అన్నారు.ఆదివారం ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా విజయం సాధించాలని శనివారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీతేగా, జీతేగా వరల్డ్ కప్ జీతేగా.. మేరా భారత్ మహాన్, భారత్ మాతాకు జై అంటూ వరల్డ్ కప్ విజయకాంక్ష ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఒకరి చేతులు మరొకరు పట్టుకునిమయూరి సెంటర్ లో వాకర్స్ సభ్యులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెవిలియన్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ పోటీల్లో ఇండియా 10 మ్యాచ్లు గెలిచి ఫైనల్ కి చేరుతుందని తప్పకుండా ఆస్ట్రేలియాపై విజయం సాధించి కప్ ను స్వాధీనం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కొండమీది వెంకట్, పిల్లి సుదర్శన్, రాకం శ్యామ్ బాబు, గ్రానైట్ భాస్కర్, దామోదర్ రెడ్డి, విజయ్ కుమార్, రామనాథం అంబాల వెంకటేశ్వర్లు, చక్రపాణి, చంద్రం, అశోక్, మాధవి, భాగ్య, రమ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దోచుకునే వారిని ఓడిద్దాం...

తుమ్మల, పొంగులేటి

అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల బూత్ కమిటీ సమావేశం..





ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)
దమ్మపేట/పెనుబల్లి : తెలంగాణ రాష్ట్రంఏర్పడిన తరువాత అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకున్న వారిని గద్దె దించడమే లక్ష్యమని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే పార్టీలను గెలిపించుకోవాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశం దమ్మపేటలో, సత్తుపల్లి నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశంలో పెనుబల్లి మండలంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పాత నాయకులతో కలిసి ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి ఒక్క ఓటరు ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను, మ్యానిఫెస్టోను వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఆయా నియోజకవర్గాల్లో ఓటర్లను కొనడానికి కొంతమంది వ్యాపారవేత్తలు డబ్బు సంచులతో నియోజకవర్గానికి వస్తున్నారని, కాంగ్రెస్ కు ఉన్న ప్రజాబలం ముందు అవేమీ పనికి రావని తెలిపారు. బూత్ స్థాయిలో ప్రతి 50 కుటుంబాలకు ఒక ఏజెంట్ గా ఉండి పార్టీ గెలుపు కోసం పనిచేయాలని అన్నారు. అనంతరం రెండు నియోజకవర్గాలకు చెందిన 1000 మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచుకున్నారు. తుమ్మల, పొంగులేటి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు

## అనారోగ్య కారణంతో ఉరేసుకొని వృద్దుడు మృతి



కరీంనగర్/సైదాపూర్,నవంబర్18(అక్షరం న్యూస్):
మండలంలో ఘనపూర్ గ్రామంలో తిప్పారపు మీనయ్య(72)అనే వృద్దుడు అనారోగ్య కారణంతో ఉరేసుకొని మృతి చెందారు.వివరాలు మృతుడు తన పెద్ద కుమారుడు సమ్మయ్య ఇంట్లో ఉంటున్నాడు శనివారం కొడుకు కోడలు బాయి కాడికి వెళ్ళగా మధ్యాహ్నం సమయంలో ఉరి వేసుకొని చనిపోయినట్లు,పెద్ద కుమారుడు సమ్మయ్య పిర్యాదు మేరకు ఎస్ఐ జన్ను ఆరోగ్యం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఇంకెన్నాళ్లు భరిద్దాం... శంకర్ నాయక్ ను సాగనంపుదాం.

- హస్తం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేద్దాం..
- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్...



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 18/అక్షరం న్యూస్:
-కారు బోరుకొచ్చింది,ఇంకెన్నాళ్లు భరిద్దాం,షెడ్డుకు సాగనంపుదామని మానుకోట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ అన్నారు.శనివారం నాడు మండలంలోని అమీనాపురం,సప్పిడిగుట్ట తండ,పెద్దమోరితండా,కల్వల,నారాయణపురం,గాంధీ నగర్,తాళ్లపూసపల్లి గ్రామాలలో మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నీళ్లు,నిధులు,నియామకాలనే నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమం,త్యాగాలను ఇంటిపేరుగా మార్చుకొని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే ముఖ్యమని ఎందరో యువకులు,విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని తెలిపారు.సకల జనుల ఆకాంక్షను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్ర మోస్తే అందరి బతుకులు మారుతాయని ప్రజలు రెండుసార్లు కేసీఆర్ కు రాష్ట్రాన్ని అప్పగిస్తే,మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడన్నారు.ప్రాజెక్టుల రీ డిజైన్ పేరిట లక్షల కోట్ల ప్రభుత్వ సంపదను ఇంటి సంపదగా కేసీఆర్ మార్చుకున్నాడని ధ్వజమెత్తారు.పది సంవత్సరాల పరిపాలనలో ఉద్యోగాల బర్తీ జరగలేదని,పేపర్ లీకేజ్ లతో నిరుద్యోగులు మనస్థాపం చెంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.2014,2018 ఎన్నికలలో ప్రజలకు మాయ మాటలు చెప్పి గెలుపొందిన భానోత్ శంకర్ నాయక్ నియోజకవర్గాన్ని తన కుటుంబ సంపదగా మార్చుకొని భూ కబ్జాలు,ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా దోచుకున్నాడన్నారు.నిరుపేదలకు అందాల్సిన దళిత బంధు,బీసీ బంధు,గృహలక్ష్మి వంటి పథకాలను తన అనుచరులకే ఇచ్చుకుంటూ ప్రజలకు తీరని అన్యాయం చేశాడన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు రైతుల రుణమాఫీ ఒకే దఫాలో మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్తును ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ అని,పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఆత్మగౌరవంతో బ్రతికేలా చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు.పది సంవత్సరాలు కేసీఆర్ను నమ్మి అధికారమిస్తే అరాచకాలు చేసుకుంటూ విద్యార్థులను నిరుద్యోగులను రైతులను నట్టేట ముంచిండన్నారు.ఇప్పటికైనా ప్రజలారా ఆలోచించి కబ్జాకోరుకు ఓటెయ్యొద్దని,హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో దస్రు నాయక్,అంబటి మహేందర్ రెడ్డి,అల్లం నాగేశ్వరరావు,దామర కొండ ప్రవీణ్,బండారు వెంకన్న,గంట సంజీవరెడ్డి,సమ్మి గౌడ్,విజయసారథి రెడ్డి,అశోక్ స్టాలిన్,మంద భాస్కర్,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## భాస్కర్ రావు విజయం కొరకు ఇంటింట ప్రచారం



బారాస మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల చిన్నరామయ్య

నల్గొండ /అడవిదేవులపల్లి/ నవంబర్ 18/ అక్షరం టౌన్ న్యూస్ : మండల కేంద్రంలోని అడవిదేవులపల్లి గ్రామంలో మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు విజయానికి కాంక్షిస్తూ గడపగడపకు కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల చిన రామయ్య కూరాకుల గోపీనాథ్ మరియు చెన్నకేశవరులు ఆనంద్ ఎడ్ల అంజయ్య, మధు, లింగయ్య నాగరాజు ఉల్లందుల వెంకటేశ్వర్లు మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్.



కరీంనగర్/సైదాపూర్,నవంబర్18(అక్షరం న్యూస్):
హుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ డాక్టర్ షమిత దంపతులకు మండల సర్పంచులు ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్ వారిని కలిసి వివాహ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## గుర్తును గుర్తుంచుకో.. రామక్క..!

కారును గుర్తుంచుకో రామక్క..

బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు మధు

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 18 : గుర్తు.. గుర్తుంచుకో రామక్కా.. కారును గుర్తుంచుకో అంటూ కడియం ను గెలిపించుకో అని నినాదాలు చేస్తూ... మండలబి ఆర్ఎస్ యువజన నాయకులతో కలిసి జిల్లా యువజన నాయకుడు బిర్రు మధు శనివారం మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు, ఈ సందర్భంగా బిర్రు మధు మాట్లాడుతూ ఈనెల 20న స్టేషన్ ఘనాపూర్ నియోజవర్గంలో జరిగే కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ,బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, కడియం శ్రీహరిని గెలిపించాలని ఓటర్లకు దండాలు పెడుతూ అభ్యర్థించారు, మచ్చలేని నాయకుడు కడియం శ్రీహరి నియోజవర్గంలో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు, నియోజక వర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమతిగా అందిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకుడు మహమ్మద్ బాసు మియా, గూడ కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# కరీంనగర్‌లో పురమల్ల శీనన్న గెలుపు ఎవరు ఆపలేరు.

### బాపుపేటలో బారులు తీరిన గ్రామస్తులు, శీనన్న కు ఘన స్వాగతం





కరీంనగర్ జిల్లా బ్యూరో,18 నవంబర్ (అక్షరం న్యూస్):
బాపుపేటలోజి
కరీంనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ గెలుపును ఎవరూ ఆపలేరని బాపుపేట గ్రామస్తులు ముక్త కంఠంతో హామీ ఇచ్చారు. శీనన్న గెలుపు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పురమల్ల శ్రీనివాస్ విస్తృతంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు, బాపుపేట ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళల నృత్యాలతో ఉర్రూతలూగించారు. గడప గడప కు,ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భం గా శ్రీనివాస్ మాట్లాడుతూ తన యొక్క జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి ప్రజల సేవే తన జీవిత లక్ష్యంగా ముందకు వెళుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కార్యదర్శి దుర్గం అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి చంద్రయ్య, యస్ సి సెల్ నాయకులు దావ ప్రభాకర్, కనుముల కొమురయ్య,కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఖాజీపూర్,ఐలోనిపల్లె లో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం
కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఆరు గ్యారంటీ పథకాలపై అవగాహన కల్పిస్తూ గడప గడపకు ఎన్నికల మేనిఫెస్టోను అందజేస్తూ ప్రచారం చేశారు. చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుఖాజిపూర్ గ్రామంలో ప్రచారంలో భాగంగా పాల్గొన్న మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్,మండల సెక్రేటరి,గ్రామ అధ్యక్షులు అవుడగోని శ్రీనివాస్ గౌడ్, మండల స్థాయి నాయకులు సుంకే రాజు,యూత్ ప్రెసిడెంట్ ఇల్లందుల అరుణ్, సుంకె కల్యాణి మాజీ సర్పంచ్,అవుడగోని స్వరూప,కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు భారీగా తరలి వచ్చారు.

లక్ష సెల్ ఫోన్లు ఇచ్చినా లక్ష్యం నెరవేరదు ఓటుకు రూ.10 వేలు లిచ్చిన.. ఓటమి తప్పదు గెలుపు కాంగ్రెస్ దే, ఎమ్మెల్యే పదవి కాంగ్రెస్ దే, కరీంనగర్ లో కొనసాగుతున్న కాంగ్రెస్ హవా ప్రచారం లో దుసుకు పోతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్

కరీంనగర్ లో మంత్రి గంగుల కు ఓటమి తప్పదని, అందుకే ఓటమి భయంతో లక్ష సెల్ఫోన్లు, ఓటుకు పదివేలు, మహిళ లకు పావులేత్తు బంగారం పంచుతు న్నాడని కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ అన్నారు ఎన్నికలు ప్రచారంలో భాగంగా బాపుపేట్, ఖాజీపూర్, ఐలోని పల్లి, తమిళ్ కాలనీ ,బోనాలపల్లి, ఎస్సీ కాలనీ తదితర గ్రామాలలో ప్రచారం చేపట్టారు. గ్రామ గ్రామాన ప్రజలు జై శీనన్న. జై కాంగ్రెస్ అంటూ ఘన స్వాగతం పలికారు. శీనన్న నుదుటికి కుంకుమ తిలకం, బొట్టు పెట్టి స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో వేలాది మంది ప్రచారంలో పాల్గొన్నారు. శ్రీనన్న ఇంటింటికి , గడప గడప కు తిరుగుతూ కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించా లని వేడుకున్నాడు. ఈ సందర్భంగా పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గంగుల నువ్వు ఎన్ని కథలు, ఎన్ని కుతంత్రాలు చేసిన లాభం లేదన్నారు. లక్ష ఫోన్లు పంచినా, ఓటు కు 10 వెలిచ్చినా, బంగారం, వెండి ఆభరణాలిచ్చినా నీకు ఓటమి తప్పదన్నారు. తాను నిరంతరం ప్రజల కోసం పోరాడతానని,నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలుసహా అన్ని వర్గాల ప్రజల కోసం పాటు పడుతానని అన్నారు. ప్రజలు గంగుల కమలాకర్, కేసీఆర్ పాలనపట్ల విసిగిపోయి మార్పు కోరుకుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ మాయమాటలను నమ్మితే మరోసారి మోసపోక తప్పదని. కెసిఆర్ సంక్షేమ పథకాల మోజులో పడితే కష్టాలు కొనితెచ్చుకోవడమే అన్నారు. కరీంనగర్ స్థానంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సీట్లు గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరచడం ఖాయమైందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.స్థానికులు,నాయకులు, కార్యకర్తలు ఆయనకు గజమాల, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు, కుంకుమ తిలకంతో స్వాగతించారు. బిఆర్ఎస్, బీజేపీల మాటలు, మోస పూరిత హామీలను నమ్మొద్దన్నారు.కేసిఆర్ ప్రకటించే సంక్షేమ పథకాల మోజులో పడితే మన కష్టాలు మనమే తెచ్చుకున్నట్లవు తుందన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను ఎందుకు తగ్గించ లేదని, నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని, యువతకు ఉద్యోగ అవకాశాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారం లో ఉన్న పక్క రా రాష్ట్రాల్లో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఇచ్చిన హామీలను తప్పక కుండా అమలు చేస్తామన్నారు. తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టోను కాపీ కొట్టి గ్యాస్ 400ల కే ఇస్తామని, మేము వేల పెన్షన్ ఇస్తామంటే 5వేల పెన్షన్ ఇస్తామని, మేము మాహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల మహిళలకు 2500 ఇస్తామంటే సౌభాగ్య లక్ష్మి కింద 3వేలు ఇస్తామని చెప్తున్న బిఆర్ఎస్ నాయకులు ఇంత కాలం ఏం చేశారో ప్రజలు ఆలోచించాలన్నారు. పెన్షన్లను సమయానికి అందించని బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే కొత్త పెన్షన్లను ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరిగిపోయిందని, ఉన్నత చదువులు చదవి ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బి జె పి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనన్నారు. ఈ ఎన్నికలలో నిండు మనసుతో ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ లు, యువత పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనపై ప్రకటనలకే పరిమితం

**కరీంనగర్ జిల్లా బ్యూరో,18 నవంబర్ (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం లోనే రెండు లక్షల ఉద్యోగాల కల్పనకు కార్యాచరణ, ఉద్యోగ ఖాళీలపై బిస్వాల్ కమిటీ, టీఎస్పీఎస్సీ చేసిన ప్రకటనలను తప్పుదోవ పట్టించిన కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకంగా యూత్ చారి సీటు విడుదల చేసిన కాంగ్రెస్ నాయకులు, కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నేడు పిసిసి అధికార ప్రతినిధి, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ మేనేని రోహిత్ రావు ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశానికి పిసిసి అధికార ప్రతినిధి ప్రొఫెసర్ రియాజ్ హాజరై మాట్లాడుతూ, ఇచ్చిన మాట తప్పిన కెసిఆర్ రాష్ట్ర నిరుద్యోగ యువతను నమ్మక ద్రోహం చేశాడు. 2014 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 1,50,000 ఖాళీలు ఉంటే, కేవలం 25 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి చేతులు దులుపుకున్నారు.
టీఎస్పీఎస్సీ చైర్మన్ గంట చక్రపాణి చేసిన ప్రకటన
బిస్వాల్ కమిటీ చేసిన 1.94 లక్షల ఖాళీల ప్రకటనను కూడా పక్కదారి పట్టించిన కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగులకు 80 వేల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి, కేవలం 40,000 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు ఇచ్చి, వీటిని లీకేజీలు ప్యాకేజీలతో పెండింగ్ లో పెట్టాడు. డీఎస్సీ ద్వారా 26 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, కేవలం 5000 మాత్రమే భర్తీ చేశాడు, పోలీస్ ఉద్యోగాలు కూడా ప్రకటనలకే పరిమితమయ్యాయి, ఉద్యోగుల ద్వారానే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్తాయనే విషయాన్ని విస్మరించిన సీఎం కేసీఆర్ నిరుద్యోగ యువతను మరొకసారి మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. నిరుద్యోగ విద్యార్థి ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ఆమె ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోలేదని, షాడో ముఖ్యమంత్రి అని పిలవబడే కేటీఆర్ ప్రకటించాడు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు, వీరిలో ఒక్కొక్కరు ముగ్గురు ఓటర్ల చొప్పున 90 లక్షల మందిని ప్రభావితం చేయనున్నారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు,
ఇందులో భాగంగానే ఈనెల 15న హైదరాబాదులో నిరుద్యోగ చైతన్య యాత్ర పేరిట బస్సు యాత్ర ప్రారంభించనున్నారు, ఉద్యోగుల భర్తీకి అవసరమైన క్యాలెండర్ విడుదల చేస్తూ, ఏడాదిలోనే లక్ష ఉద్యోగాల భర్తీకి కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నేటి యువత ప్రచారం చేస్తున్నారు. ఈ నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రకు కాంగ్రెస్ పార్టీతో సహా సిపిఐ తెలంగాణ ప్రజా సమితి పార్టీ కూడా మద్దతిస్తున్నాయి. పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన తప్పిదాలకు తగిన మూల్యం చెల్లించుకోబోతోంది
ఈ పార్టీని రాజకీయ సమాధి చేసేందుకు నిరుద్యోగ యువత కంకణం కట్టుకున్నది, కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ప్రచారం చేస్తూ, నిరుద్యోగ యువతను మోసం చేసిన బిఆర్ఎస్ ఓడించేందుకు పల్లె పల్లెకు తిరుగుతూ నిరుద్యోగ చైతన్య యాత్ర కొనసాగిస్తోంది. అని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ముద్రించిన యూత్ చార్జ్ షీట్ కరపత్రాల ను నాయకులు విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కల్వల రామచందర్, కుర్ర పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## కొణిజర్ల మండలంలో 60 కుటుంబాలు బిఆర్ యస్ లో చేరిక..



**ఖమ్మం/ వైరా నవంబర్ 18 (అక్షరంన్యూస్)**
కొణిజర్ల మండలంలో వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ఎన్నికల ప్రచారంలో ఉప్పలచాలక, విక్రమ్ నగర్ గ్రామాల్లో పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి మదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారిని మదన్ లాల్ ఆహ్వాని పార్టీ కండవ కప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం.

**ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా.**
**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి నవంబర్ 18 అక్షరం ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతి కాలనీలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ ప్రచారం జోరుఅందుతుంది. ప్రచారంలో భాగంగా వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులను కలిసి ఆత్మీయ సమ్మేళనాలతో ఓటర్లను జాగృతం చేసుకుంటున్నారు. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని అన్నారు. మీ విలువైన ఓటు నవంబర్ 30 తారీఖున కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బీసీ ఉపాధ్యక్షుడు పాండురంగ



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్18/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బీసీ ఉపాధ్యక్షుడు పాండురంగ.అనంతరం తుపత్రాల లో శనివారం ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ బీసీ ఉపాధ్యక్షుడు పాండురంగఅధ్యక్షతన ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని చెప్పడం జరిగినది. వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టల్ 6 గ్యారెంటీ పథకాలను చూసి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని తుపత్రాల అత్యధికంగా మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి ఇస్తామని వార్డు ప్రజలు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వైరా రిజర్వాయర్‌కు సాగర్ జలాలు విడుదల..

**ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు..**
**పలించిన ఎంపీ నామ నాగేశ్వరావు, బిఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ కృషి..**
**రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్..**





**ఖమ్మం /వైరా నవంబర్ 18 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సాగర్ లాల్ విడుదల పట్ల వైరా మండల బీఆర్ఎస్ నాయకులు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు తీసుకు వెళ్లడంతో స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పాలేరు
నుండి వన్ టిఎంసీ సాగర్ జలాలు వైరా రిజర్వాయర్ కు విడుదల చేయడం ,సాగర్ జలాలు వైరా రిజర్వాయర్ విడుదల చేయడం, వైరా రిజర్వాయర్ నుంచి కుడి ఎడమ కాలువలకు సాగు నీరు విడుదల చేయడం పట్ల రైతులు బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలవడంతో పాటు ఈ ప్రాంత వ్యవసాయ రంగ పరిస్థితిని ముఖ్యమంత్రి కేసీఆర్ కి వివరించి నీళ్ల విడుదలకు కృషిచేసిన ఎంపీ నామా నాగేశ్వరరావు వైరా నియోజకవర్గం
అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతు బాంధవుడు కేసీఆర్ అనటానికి ఇదే నిదర్శనమని ,రైతుల కోసమే కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని రైతులు అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఒక టీఎంసీ నీరు రిజర్వాయర్ కు రావడంతో పంటలు సాగుకు ఎలాంటి ఇబ్బంది ఉండదు అని రైతులు ధైర్యంగా ఉండవచ్చునా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,మద్దెల రవి,మున్సిపాలిటీ వైస్ చైర్మన్,ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపు లేటి మోహన్ రావు,సమన్వయ కర్త బోయినపల్లి క్రిష్ణా మూర్తి,వర్తక సంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,
జడ్పీ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్,బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,,కౌన్సిలర్ చాల్లగుండ నాగేశ్వరరావు,కౌన్సిలర్ పవిత్ర కుమారి,దోంతేబోయన వెంకటేశ్వర్లు, యంపిటిసి శీలం వెంకట్రామిరెడ్డి , మాజీ సొసైటీ అధ్యక్షుడు తాతా రంగారావు,తాటిపూడి సర్పంచ్ భట్టా భద్రయ్య,రామలయం చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు,మాదినేని ప్రసాద్, దేవ రాజు, కరిముళ్ళ, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం.

**-మున్సిపల్ కౌన్సిలర్ సియం సురేష్**
**-ఆలంపూర్ నియోజవర్గ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఆలంపూర్ నియోజకవర్గంలోని ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్18/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఆలంపూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం. మున్సిపల్ కౌన్సిలర్ సియం సురేష్. ఆలంపూర్ నియోజవర్గ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఆలంపూర్ నియోజకవర్గంలోని ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం కౌన్సిలర్ సీయం సురేష్ మాట్లాడుతూ నేడు ఆదివారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు ని ఆశీర్వదించడానికి ప్రజా ఆశీర్వాద సభా నిర్వహించడం జరుగుతుందని,ఈ సభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలంపూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్నారని,శాంతినగర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనక మైదాన ప్రాంగణంలో కేసీఆర్ బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని ప్రజలు,పార్టీ కార్యకర్తలు, పార్టీ విద్యార్థి విభాగం నాయకులు,యువజన విభాగం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు..

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 18 : మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన శాగ లోకనాథం మృతిచెందగా జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు శనివారం ఖిలాషాపురం గ్రామానికి చేరుకొని మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, గైని శ్రీనివాస్ ఉన్నారు.



## సీఎం సభకు ప్రతిష్ట భద్రత..

**- కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి..**

**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 18 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ లో ఈనెల 20వ తేదీన జరగబోయే సీఎం సభకు ప్రతిష్ట పద్ధతి ఏర్పాటు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తెలిపారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సభ స్థలాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ తాంద్ర కర్ణాకర్ రావు తో కలిసి శనివారం పరిశీలించారు. హెలీప్యాడ్ ఏర్పాట్లు, సభావేదిక భారీకేడ్ల ఏర్పాటులను పర్యవేక్షించారు.సీఎం సభకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని స్థానిక సీఐ ఇంద్రసేనారెడ్డి ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎస్సై ప్రమోద్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# పాలేరులో ఎర్ర జెండా ఎగరటం ఖాయం... తమ్మినేని



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 18/ అక్షరం న్యూస్ :/ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలేరు సిపిఎం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని వీరభద్రం శనివారం ఖమ్మం రూరల్ మండలంలో కైకొండాయిగూడెం రామన్నపేట దానవాయిగూడెం కామంచికల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ రానున్న 30వ తేదీన పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో ధన బలానికి జన బలానికి మధ్య పోటీ జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఎర్రజెండ ఎగరటం ఖాయమని అన్నారు. కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పైన నాడు పాదయాత్ర అయినా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కోసం సైకిల్ యాత్ర అయినా సిపిఎం పార్టీ చేసిందని అన్నారు. సమస్యల పైన రాజీలేని పోరాటం చేసింది కమ్యూనిస్టు మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి వెంకట్ మండల నాయకులు ప్రతాప నేని వెంకటేశ్వరరావు, నంద్ర ప్రసాద్ పడిగల నాగేశ్వరరావు, అనంతనేని వీరయ్య ఉండేటి చిరంజీవి చెరుకూరి మురళీకృష్ణ గుండు లక్ష్మీనారాయణ హనుమంతు శేషగిరి ఉండేటి లక్ష్మీ కొప్పుల వీరమ్మ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువ..పొంగులేటి....




ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 18 అక్షరం న్యూస్:/
నేలకొండపల్లి ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం లో పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముస్లింలు అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ముస్లింలు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ,అన్ని కులాలను,మతాలను దగ్గరకు తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముస్లిం సోదరులకు రిజర్వేషన్లు కల్పించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మహానేత రాజశేఖర్ రెడ్డి.కేసీఆర్ కు ముస్లింలపై చిత్త శుద్ధి లేదు.ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాను అని చేతులు దులుపుకొన్నారు. కేసీఆర్ కు వ్యక్తి గతంగా కేంద్రం నుంచి రావాల్సిన సహకారాలు, జీవో లు రాకపోతే కోర్టు కు పోయి వాటిని క్లియర్ చేసుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి.మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లిం రిజర్వేషన్లపై ఎందుకు కోర్టు కు పోలేదు...ఒక్క అసెంబ్లీ ఎన్నికలకే కాదు,రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కూడా ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు గా ఉంటారనితెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకుమారి రాయల నాగేశ్వరరావు రామ్మూర్తి నాయక్ ఎండి ముస్తఫా సాధిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండలంలో పాలేరు విముక్తి యాత్ర. బీఎస్పీ అభ్యర్థి అల్లిక..



బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర యాదవ్ పాలేరు విముక్తి యాత్రలో భాగంగా శనివారం మాదారం ఈశ్వర మాదారం రాజపేట నాయకన గూడెం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఎస్పిని అధికారంలో కి తీసుకొచ్చేందుకు ప్రజలందరూ కృషి చేయాలని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ముఖ్యమంత్రిని చేయటం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రజలందరూ ఓటు హక్కు అని ఆయుధాన్ని ఉపయోగించి బహుజన రాజ్యాధికారం కోసం ఏనుగు గుర్తుపైన ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల ప్రజలు కోలాటాలతో, కళాకారులతో, డప్పు బృందాలతో భారీ ఎత్తున స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిఎస్ పి నాయకులు పీసీ వీరస్వామి,బుర్ర ఉపేందర్, ఉప్పల మంజుల,అనిత నియోజకవర్గం నాయకులు ఎన్నబోయిన రమేష్, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి , తొల్ల వీరస్వామి , ఊటుకూటి రమేష్, బొడ్డుబాబురావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకి అండా గులాబీ జెండా.. కందాల

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 18 అక్షరం న్యూస్ :/
గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కెసిఆర్ ప్రపంచంలో ఎక్కడ లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారని బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి మండలంలో పురియ తండా బోడియా తండా బండమీద కిష్టాపురం తురక గూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి కెసిఆర్ తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ తోనే తండాల అభివృద్ధి సాధ్యమైంది అన్నారు. రైతుబంధు రైతు బీమా కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ దళిత బంధు బీసీ బందు కేసీఆర్ కిట్ ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ దక్కుతుందన్నారు. టిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతి నెల 3 వేల రూపాయలు అందిస్తామని 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని ఆసరా పింఛన్లను 5వేలకు వికలాంగుల పింఛను 6000 కు రైతుబంధు 16 వేలకు ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయల పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు కల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించటంతో పాటు ఐదు లక్షల రూపాయలు భీమా వర్తింప చేస్తామన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అందర్నీ ఓటు అడగండి అని అన్నారు. మళ్లీ ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే పాలేరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అంతకంటే ముందు గ్రామంలోకి చేరుకున్న కందాలకు మహిళలు కార్యకర్తలు కోలాటం నృత్యాలతో మహిళలు హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి
చంద్రశేఖర్ మాజీ ఎమ్మెల్యే చంద్రావతి కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్ జడ్పిటిసి ఇంటూరు బేబీ కందాల కుమార్తె దీప్తి డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ బాలకృష్ణ రెడ్డి వేముల వీరయ్య ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన యశస్విని రెడ్డి

మహబూబాబాద్ /పెద్ద వంగర/ నవంబర్18/ అక్షరం న్యూస్/. మండలంలోని చిన్న వంగర గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన సత్యనారాయణ రెడ్డి, పబ్బతి వీరయ్య కు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబాలకు శనివారం నాడు ప్రగాఢ సానుభూతి తెలియపరచారు. ఈ సందర్భంగా మీ కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పాకనాటి రామకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాసరపుకృష్ణ, ముసుగు మహేందర్,కొమ్ము మురళి, వినయ్, హరీష్, యాసరపు రవి, జలగం రమేష్, బొమ్మరప్రవీణ్, శివరాత్రి విష్ణు, బొమ్మరి సోమన్న, లక్ష్మణ్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో బీఆర్ ఎస్ గెలుపు ఖాయం : రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని మణికొండ బీఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిందన్నారు. కేసీ ఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని లోని సంక్షేమ పథకాలను 400కే గ్యాస్ సిలిండర్, గృహలక్ష్మి, వికలాంగుల పెన్షన్, రైతుబంధు, ప్రజలకు వివరిస్తూ ముచ్చటగా మూడోసారి కూడా తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, ఓటర్లను కోరినట్లు తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలను బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పలు సంక్షేమ ఫలాలను అందించిందని గుర్తు చేశారు. ప్రజలు బీఆర్ ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్‌ను అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు.ప్రజలు బీఆర్ ఎస్‌కు సంపూర్ణ మద్దతును వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.
కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ బీ.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలిపిస్తామని కోరారు.

## "కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలతోనే ప్రజలకు భరోసా"

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.2,600 జమ...
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణకు మేలు.....
- ఐక్య పోరాటంతోనే బిఆర్ఎస్ ఇంటికి ఎన్నికల ప్రచారంలో కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్.18/ అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజలకు భరోసా ఏర్పడుతుందని సిపిఐ కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు రాగలిగిన ఆ పథకాలు అమలు జరగాలంటే సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కొత్తగూడెం నియోజక వర్గంలో కాంగ్రెస్, సిపిఎం, టిజిఎస్, టిడిపి బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కంకి కొడవలి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని పాల్వంచ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ప్రతి బస్తీలోనూ కూనంనేనికి ఎదురెగి స్వాగతం పలికారు. ప్రతి బస్తి నుంచి ప్రజలు స్వచ్ఛందంగా కదిలి ప్రచార కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు . ఈ సందర్భంగా పలు బస్తిలలో జరిగిన రోడ్ షో లో కూనంనేని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.2,600 జమ చేయనున్నారని కూనంనేని తెలిపారు. మహిళలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ పథకం ఎంతో దోహదం చేస్తుందని కూనంనేని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రూ.500 ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు రూ. 1150కు చేరిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యాస్ బండ రూ. 600 లకే అందించనుందని ఆయన తెలిపారు. 2018 నుంచి లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలను రద్దు చేస్తామని కేసిఆర్ చెప్పి ఇప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేశారని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో రెండు లక్షల రూపాయల రైతు రుణాన్ని రద్దు చేస్తారని అలాగే రైతుబంధు రూ. 16వేలకు పెంచడంతో పాటు కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు కూడా బీమా కల్పించడం జరుగుతుందని కూనంనేని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసమే జరిగిందని ,కానీ తొమ్మిదిన్నర ఏళ్లలో యువత నిర్వీర్యమైందని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు స్వరాష్ట్రంలో వట్టిపోయాయని సాంబశివరావు తెలిపారు. యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు కాంగ్రెస్ ఒక పథకాన్ని రూపొందించిందని ఆ పథకం అమలు కావాలంటే కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థిని గెలిపించాలన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పింఛన్లు సైతం నాలుగు వేల రూపాయలకు పెంచనున్నట్లు సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తూ..చ తప్పకుండా అమలు చేసేందుకు మిత్రపక్షంగా ఉన్న సిపిఐ కృషి చేస్తుందని కూనంనేని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ, కాంగ్రెస్, టిజెఎస్, సిపిఎం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి క్రీడా సామగ్రి అందజేత...

**- ఉదారత చాటుకున్న జితేందర్ రెడ్డి...**



బచ్చన్నపేట/నవంబర్18/అక్షరం న్యూస్:
బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గొల్లురి సునీత్ కుమార్ ఇటీవలే కరీంనగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి షార్ట్ ఫుట్ క్రీడల్లో విజయాన్ని సాధించాడు. విషయం తెలుసుకున్న సామాజిక వేత్త, బీఆర్ఎస్ మండల నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి క్రీడాకారునికి క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో ప్రతిభ సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తేవాలని అన్నారు. తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం యాదగిరి, తుడుం బాబు, తుడుం రాజు, గొల్లురి ఎలియా, దామెర రాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ తథ్యం : పట్లోళ్ల రూపారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18/ అక్షరం న్యూస్ : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించబోతుందని మణికొండ మహిళ విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి అన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ చేశారు.తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నంపెట్టే అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దినా ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ ను ఎంతో అభివృద్ధి చేశారు అన్ని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుం దన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని తెలిపారు.మూడవసారి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లకు కోరారు.

# ఒక్క చాన్స్ ప్లీజ్ భద్రాద్రి బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 18/ అక్షరం న్యూస్ : భద్రాచలం శాసన సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపును ఆకాంక్షిస్తూ పలువురు ఎన్నారైలు తమ మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ యుఎస్ఏ విభాగం ఆధ్వర్యంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపుకు సహకరించాలని, భద్రాచల ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతో సాధ్యమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... తనకు మద్దతు తెలిపిన ఎన్నారైలు కృతఘ్నుతలు తెలిపారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు గెలవడం వల్లే భద్రాచలం అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ప్రజలంతా వివేకంతో రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. భద్రాద్రి ఆలయం అభివృద్ధి కి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. భద్రాచలం పట్టణంలో కొన్ని ఏళ్లుగా డంపింగ్ యార్డ్ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితిపై తర్వాత లోనే అందరికి ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రేపు భద్రాచలం పట్టణంలో కేటీఆర్ పర్యటన సందర్భంగా పలు కీలక విషయాలపై ప్రకటన చేయబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణంలో ఇంటికి తాగునీటిని అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని, అంతర్గత రహదారుల నిర్మాణం మొదలు అనేక మౌలిక వసతులు కల్పించిన కేసిఆర్ నాయకత్వం బీఆర్ఎస్ పార్టీ ఓటు వేసి యాట్రిక్ ముఖ్యమంత్రి గా కేసిఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరికెల్ల తిరుపతి, రమాకాంత్, నవాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం నియోజకవర్గం ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బ కొట్టిన బిఆర్ఎస్ పార్టీని ఓటుతోనే బుద్ధి చెప్పాలి

**అడబాల వెంకటేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 18/ అక్షరం న్యూస్ : జగదీష్ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ స్థాయిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ యువ నాయకులు పొదెం మధుచంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించే అడబాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భద్రాచల ప్రజల సమస్యలపై ఏనాడూ స్పందించిని పార్టీ ఏదైనా ఉంది అంటే బి ఆర్ ఎస్ పార్టీ. భద్రాచల ప్రజలకు మాయ మాటలు చెప్పడం బూటకపు హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదు. కనీసం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి పట్టువస్త్రాలు తలంబ్రాలు తేకుండ భద్రాచల నియోజకవర్గ ప్రజల ఆత్మ అభిమానంపై దెబ్బ కొట్టింది ఈ బి ఆర్ ఎస్ పార్టీ. భద్రాచల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి డబ్బు అధికారాన్ని కాదనుకొని భద్రాచల ప్రజల నమ్మకమే నాకు ముఖ్యం అని ప్రతిపక్షంలో నిలిచిన నాయకుడు పొదెం. వీరయ్య , కనుక విలువలు కలిగిన విలువైన నాయకున్ని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని ప్రార్థన. ఈ కార్యక్రమంలో సీపీఐ ,టీడీపి నాయకులు,భద్రాచలం పట్టణ అధ్యక్షులు సరేల నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తరుణ్ మిత్ర, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుధీర్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, యేసు రెడ్డి , శ్యాము, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాసమల్ల రాము, మహిళ నాయకులు జయ, జానకి, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు...



బచ్చన్నపేట/ నవంబర్ 18/ అక్షరం న్యూస్:

జనగామ నియోజకవర్గంలో చేర్యాలలో ప్రజా ఆశీర్వాద సభకు బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అనంతరం బైక్ ర్యాలీగా చేర్యాలకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, ఇమ్మడి జితేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాస్కర్, బాపిరాజు, ఆగం రెడ్డి, తిరుపతి, ప్రశాంత్, వినోద్, వినయ్ రెడ్డి, రవి , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రాంత అభివృద్ధి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి పుల్లయ్య

- **కారం పుల్లయ్య కు బ్రహ్మరథం పడుతున్న భద్రాచలం పట్టణవాసులు**
- **మన్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర సిపిఐఎంది.. బండారు రవికుమార్**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 18/ అక్షరం న్యూస్ :భద్రాచలం ప్రాంత అభివృద్ధి కోసం సిపిఐఎం నాయకులు ఎంతో మంది ప్రాణాలు సైతం త్యాగం చేసి ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేశారని అటువంటి అమరవీరుల వారసత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తను ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రాణాలను సైతం త్యాగం చేయటానికి సిద్ధంగా ఉన్నానని సిపిఐ ఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య స్పష్టం చేశారు. పట్టణంలోని అశోక్ నగర్ కొత్త కాలనీ భూపతి రావు కాలనీ శాంతినగర్ మెడికల్ కాలనీ ప్రాంతాలలో సిపిఐఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అశోక్ నగర్ కొత్త కాలనీలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పుల్లయ్య మాట్లాడుతూ పోలవరం ఎత్తు తగ్గించాలని జరిగిన పోరాటంలో 25 రోజులపాటు జైలు జీవితం గడిపానని గుర్తు చేశారు. పోడు భూముల పోరాటంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని ఈ ప్రాంత ప్రజల కోసం నిలబడ్డానని అన్నారు. సిపిఐ ఎం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేయటమంటే తన జీవితాన్ని ప్రజలకు అంకితం ఇస్తున్నట్టని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంత ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదాం వీరయ్య బిఆర్ఎస్ ఎంపీ మాలోత్ కవిత ఏ మాత్రం అభివృద్ధి పై దృష్టి లేకుండా స్వలాభం కోసమే ఐదు సంవత్సరాలు గడిపారని దుయ్యబట్టారు. సున్నం రాజయ్య పదవీకాలం ముగిశాక భద్రాచలంలో ఒక్క పైసా అభివృద్ధి కూడా చేయలేదని కనీసం పూర్తి చేసిన డబుల్ బెడ్రూం లు కూడా పేదలకి పంచలేని దీనస్థితులు స్థానిక ఎమ్మెల్యే ఉన్నారంటే కాంగ్రెస్ పార్టీ అసమర్థతకు ఇదే ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. ఎంపీ తో పాటు మంత్రులు ఎమ్మెల్సీలు ఉండి కూడా ఈ ప్రాంత అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించని కేసీఆర్ సర్కార్ కి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పుల్లయ్య పిలుపునిచ్చారు. మన్యం అభివృద్ధి కోసం ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర సిపిఐఎం కి ఉంది బండారు రవికుమార్ సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజవర్గంలోని మారుమూల గ్రామాలకు రోడ్లు వీధిలైట్లు తో పాటు విద్య వైద్యం అందించటం కోసం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐఎం భద్రాచలం నియోజవర్గ నాయకులను చూసి జిర్ణించుకోలేని నరహంతకు నక్సలైట్లు పార్టీ నాయకులైన బండారు చందర్రావు బత్తుల భీష్మారావు శ్యామల వెంకటరెడ్డి తోపాటు ఎంతో మంది నాయకులను అత్యంత కిరాతకంగా హత్య చేశారని ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమ నాయకులు ప్రాణాలు తునప్రాయంగా త్యాగం చేశారని బండారు రవి కుమార్ అన్నారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి మొత్తం సున్నం రాజయ్య కుంజా బుజ్జి ముర ఎర్రయ్య రెడ్డిలా ఆధ్వర్యంలోనే జరిగిందని కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కుంజ సత్యవతి గాని పొదెం వీరయ్య గాని భద్రాచలం నియోజవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు. భద్రాచలం నియోజవర్గంలో ఐదు సంవత్సరాల నుండి ఆగిపోయిన అభివృద్ధి పునః ప్రారంభించాలి అంటే కచ్చితంగా ఈ ఎన్నికల్లో కారం పుల్లయ్య గెలిచి తీరాలని కోరారు. డబ్బు మద్యం ఆశ చూపి పేదల అవసరాలను ఆసరాగా చేసుకుని ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన ఎన్నికల ప్రచార క్యాంపియన్ లో అడుగడుగున ప్రజలు కారం పుల్లయ్యకు బ్రహ్మరథం పట్టారు పూలమాలలు వేసి వీర తిలకం దిద్ది హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక బి రమేష్ సున్నం గంగా సీనియర్ నాయకులు జివిస్ శంకర్రావు బీపీజీ తిలక్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు పారెల్లి సంతోష్ కుమార్ నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు జీవనజ్యోతి ఉస్తేల జ్యోతి కొరడా శ్రీనివాస్ స్థానిక నాయకులు సతీష్ బాబు ఝాన్సీ పుణ్యవతి సావిత్రమ్మ రవణమ్మ రాజు అజయ్ కుమార్ భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు స్వరాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు

- **ఈనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగలు రాక ఆత్మహత్యలు.**
- **ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని భుజాలపై మోసిన నిరుద్యోగులకు, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒరిగింది ఏంటి.**
- **కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు.**
- **పోటీ పరీక్షలు నిర్వహించలేని అసమర్థ బిఆర్ఎస్ ప్రభుత్వం మనకి అవసరమా.**

భద్రాచలం కాంగ్రెస్, టీడీపీ,సిపిఐ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 18 /అక్షరం న్యూస్ : కొత్తపేట మరియు జగదీష్ కాలనీ ఏరియాలలో మిత్రపక్ష కూటమి కాంగ్రెస్,టీడీపీ,సిపిఐ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గురించి , ఆరు గ్యారెంటీ ల వల్ల వేద మధ్యతరగతి కుటుంబాలకు కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమాన్ని వృద్ధులగిస్తూ, ఉద్యమాన్ని శాంతం వారి బుధస్కందాలపై మోసిన నిరుద్యోగ యువతకు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ఒరిగింది ఏంటి. ఆనాడు ఇదే బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందంటూ, నిరుద్యోగ యువతను మాయమాటలతో ఉద్యమంలో వాడుకొని, ఈరోజు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా, కనీసం పోటీ పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. తెలంగాణ రాష్ట్రం వస్తే చదువుకున్న మాకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న తల్లిదండ్రుని వదిలి, ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ తమ ప్రాణాలను బలిచ్చి పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో , ఆత్మ బలిదానాలు వారి తల్లిదండ్రులకు కడుపుకోత తప్పించి ఏమి మిగిలింది. పోటీ పరీక్షలు ఈ 10 ఏండ్లలో సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారి వయోపరిమితి కూడా దాటిపోయింది. గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చదువుకున్న చదువుకు సరైన ఉద్యోగం రాక, కోచింగ్ సెంటర్లను వదిలి ఇళ్లకు చేరుకున్నరు, పెళ్లి చేసుకుని భార్యాభర్తలు ఇద్దరూ కలిసి పొలం పనులుకో, బయట కూలి పనులకు వెళ్తూ ఉన్నారు.. ఉద్యోగ అవకాశాలు లేని వారికి, కనీసం పెళ్లయిన తర్వాత ఈరోజు వరకు కూడా కొత్త రేషన్ కార్డులు ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే సగం సగం పథకాలు కూడా, పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డ్ ఇవ్వక ఇవ్వలేని ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పథకాన్ని కూడా నిరుద్యోగులకు దక్కలేదు. మీ పిల్లల భవిష్యత్తును, అగాధంలోకి నెట్టింది చాలు గొప్ప గొప్ప చదువులు చదువుకున్న మీ కొడుకు,కూతురు ఉద్యోగాలు చేసుకోవాలా! ఉద్యోగాలు రాక ఉరివేసుకొని ఆత్మహత్యలు చేసుకోవాలా తెల్చుకోండి ప్రజలరా. 50 వేలు జీతం వచ్చే ఉద్యోగం నీ కొడుకు,కూతురికి ఇవ్వకుండా, ఇంటిలో ఉన్న ముసలమ్మకో, ముసలయ్యకో, 2000/-రు,, పింఛన్ ఇచ్చి మిమ్మల్ని మోసం చేసి,ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నాయి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయమని ఓటు పెట్టుకోండి. ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి చదువుకున్న మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయండి..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయిప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరుకుంటున్నాం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో. టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, పొదెం మధు చంద్ర,టిడిపి నాయకులు ఎస్కే అజీమ్, కొడాలి శ్రీనివాస్, కొడాలి చంటి, అభినేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత, భూక్య ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, రాస మల్ల రాము, దారా తరుణ్ మిత్ర, లాయర్ సాల్మన్ రాజ్, కిరణ్,శీలం రామ్మోహన్ రెడ్డి, మాగాపు రాజు, బొంత రమణ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# కడియం గెలుపు కోసం ఇంటింటికి బొట్టు

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 18:

గడపగడపకు బొట్టు పెట్టే కార్యక్రమం భాగంగా మండలంలోనిమేకలగట్టు లో కడియం శ్రీహరి ని లక్ష ఓట్ల భారీ మెజార్టీతోగెలుపొందాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం, గడపగడపకు మేనిఫెస్టో ప్రచారం చేయడం జరిగింది, గ్రామ సర్పంచ్ గడ్డమీది సంధ్య కిరణ్ గౌడ్ మాట్లాడుతూ స్టేషన్గన్పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని అన్నారు,

ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ఇల్లెందుల రవి,మాజి ఎంపీటీసీ ముక్క స్వర్ణలత పరుష రాములుఉప సర్పంచ్ సుధాకర్, గ్రామపార్టీఅధ్యక్షుడు సమ్మయ్య ,నాయకులుచేవ్వాఎల్లన్నా,సుధాకర్,సురేష్, ఆనందం, సంపత్ ,సాయిలు వంగల ప్రభాకర్,ఈశ్వర్, రామ్ నరసయ్య,భాస్కర్,నరసింగరావు,కుమార్ మహిళా సంఘం నాయకులు ఉడుత కొమరవ్వ, సువర్ణ, దండ బోయిన సరూప కొమరవ్వ ,ముక్క విమల,యువజన నాయకులు అర్షద్, కనకరాజు, కుమార్, కరుణాకర్ బూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం : తోకల శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజల నుంచి విశేష స్పందన**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18/ అక్షరం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ప్రజలు తరిమికొడుతున్నారని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ళు, దళితబంధు పథకాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన అనుచరులకే ఇప్పించుకున్నారని తోకల ఆరోపించారు. కార్పోరేటర్ గా స్మశానవాటికలను అభివృద్ధి చేసిన ఘనత తనదేనని అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నియోజకవర్గానికి ప్రభుత్వ ఆసుపత్రిని తీసుకొస్తున్నానని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో నిద్రపోతూ ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఓటర్లు గట్టి గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. గల్లీ గల్లీ తిరుగుతూ ఓటర్ల ను పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తున్నానని, ప్రజలు సైతం తనకు మంచి స్పందనను ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పదుల సంఖ్యలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తోకల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరి ఆయనకు మద్దతు తెలిపారు. దళిత బందు పేరుతో దళితులను దగా చేసి, బీసీ బందు పేరుతో బీసీలను బద్నాం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌కే దక్కుతుందని శ్రీనివాస్‌రెడ్డి తీవ్రపదజాలంతో విరుచుకుపడ్డారు.

## అధికారంలోకి రాగానేఆరుగ్యారెంటీలు

**కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరా గెలుపు కోసం ప్రచారం**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 18: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు గడపగడపకు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రచారం చేస్తూ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదే మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎంపీటీసీ పేర్నే ఉషా రవి, రఘునాథపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం పాష, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం యువరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుముల వెంకటరెడ్డి, మినుముల యాదవ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కదారి రవి, పాష, రంగు రాజు, గుండె వెంకటయ్య, దినేష్ ఎడ్ల అజయ్, అభినవ్, శాగ శ్రీనివాస్, షాడ కుమార్, కదారి ఐల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా తోకల శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయం

**పచ్చ బొట్టు పొడుచుకొని అభిమానాన్ని చాటుకున్న మధునాయక్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి గెలుపు ఖాయమని బీజేపీ కార్యకర్త మధునాయక్ వెల్లడించారు. బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందాలనే ఆకాంక్షతో మధునాయక్ తన చేతిపై పచ్చబొట్టు పొడిపించుకొని అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందాలని, ఈ మేరకు తన వంతుగా తోకల శ్రీనివాస్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తానన్నారు.

# “ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారు”

- **ఇస్త్రీ చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తూ వినూత్న ప్రచారం నిర్వహించిన చైర్ పర్సన్ : కాపు సీతాలక్ష్మి**
- **6వ వార్డులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టి.ఎస్ మున్నూరు కాపు సంఘ జనరల్ సెక్రటరీ సర్దార్ కోటం పురుషోత్తం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.18/ అక్షరం న్యూస్ బీ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ,కాపు కృష్ణ దంపతులు 6వ వార్డు లో ఇస్త్రీ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ వినూత్న ప్రచారం నిర్వహించారు. శనివారం6వ వార్డులో నిర్వహించి ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ జనరల్ సెక్రటరీ కోటం పురుషోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావు కృషితో రామవరం లోని వార్డులను ఎంతగానో అభివృద్ధి చేశారని, ప్రతి లైన్ కి సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని, కంటి ముందే అభివృద్ధి కనిపిస్తుందని ఇంటి ముందు ఉండే అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు .కొత్తగూడెం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం కొరకు మూడువేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఆరో వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, పార్కులు, జిమ్ములతో పట్టణం అభివృద్ధి చెందుతుందని వారన్నారు. వనమా వెంకటేశ్వర్ రావు గెలిచి అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తారని వారు అన్నారు. కొత్తగూడెం పట్టణం సుందరీకరణలో భాగంగా మూడువేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుందని దాన్లో భాగంగానే రామవరం ఎంతగానో అభివృద్ధి చెందిందని ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆరో వార్డులో మెజార్టీ ఎక్కువ వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని వనమా వెంకటేశ్వరరావు గెలుపుకి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం జరిగింది . మైనార్టీ నాయకులు కాజా, వార్డు పెద్దలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18/ అక్షరం న్యూస్ : పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని నార్సింగ్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. బీజేపీ మేనిఫెస్టో పట్ల ఆయన శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కింద ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఇస్తున్న ఎరువుల సబ్సిడీ ఎకరానికి రూ.18 వేలతోపాటు చిన్న, సన్నకారు రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు రూ.2500 రూపాయల ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వనున్నట్లు ప్రకటించిందన్నారు. ప్రతి రైతుకు ఉచిత పంట బీమా అమలు చేయటం, వరికి రూ.3100 మద్దతు ధర, పసుపు కోసం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ఏర్పాటు, ఆసక్తి ఉన్న రైతులకు దేవీ ఆవులను ఉచితంగా అందించడం, జాతీయ పసుపు బోర్డు నిర్ణయానికి అనుగుణంగా నిజామాబాద్ టర్మరిక్ సిటీని అభివృద్ధి చేయటం, ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న రిజర్వేషన్లను పున:పరిశీలించి, గిరిజన వర్గాల రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచేలా హామీ, ఎస్సీల్లో వెనకబడిన వారికి సాధికారత కల్పించేందుకు ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి పని చేయటం, ఇండోర్ తరహాలో పారిశుధ్య కార్మికులను వేస్ట్ మేనేజ్ మెంట్ లో సహ యజమానులుగా గుర్తించడం, ప్రభుత్వ శాఖల్లోని ఎస్సీ, ఎస్టీల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేయటంఅయోధ్య, కాశీలకు వయోవృద్ధులకు ఉచిత యాత్రలు నిర్వహించటం, దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం 25 లక్షల రూపాయల వరకు తాకట్టు లేని తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బీజేపీని గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై**

**మాజీ మున్సిపల్ చైర్మన్ సామల పావని**



రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్ 18 (అక్షరం న్యూస్):

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని సిరిసిల్ల మాజీ మున్సిపల్ చైర్మన్ సామల పావని దేవదాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సుభాష్ నగర్, పద్మా నగర్ లో ప్రచారం మొదలుపెట్టామని అన్నారు. ప్రజల దగ్గరికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్న క్రమం లో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారన్నారు. రెండు దఫాలుగా బీఆర్ఎస్ అధికారంలో ఉందని మహిళకు ఏమీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈసారి ఖచ్చితంగా చేతు గుర్తుకు ఓటు వేస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఈ క్రమంలో సుభాష్ నగర్ లో 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్తఫా, యేల్లే లక్ష్మీనారాయణ, సమక్షంలో సామల పావని దేవదాస్ చేతుల మీదుగా వీరందరికీ కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాల పట్ల, ప్రకటించిన 6 గ్యారంటీలలో రు. 500 కే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, భీమా లాంటి పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజలు మార్పు కావాలని కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి సంక్షేమ పాలన దిశగా ముందుకు సాగాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, టౌన్ మైనార్టీ అధ్యక్షులు అహ్మద్ ఖాన్, ఖాజా మొయినుద్దీన్, హాఫీజ్, ముస్తఫా ,సుభాష్ నగర్ మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు తథ్యం

- **తోకల శ్రీనివాస్ రెడ్డితరపున నియోజకవర్గం మొత్తం ప్రచారం చేస్తా**
- **బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 17/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు బుక్క వేణుగోపాల్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఆయన వెల్లడించారు. శనివారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. బీజేపీ తరపున టికెట్ దక్కించుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నుంచి తాను టికెట్ ఆశించిన మాట వాస్తమేనని కానీ క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తగా, నాయకునిగా బీజేపీ పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తానని వివరించారు. తోకల శ్రీనివాస్ రెడ్డికి తన పూర్తి మద్దతు ఉంటుందని, రాజేంద్రనగర్‌లో బీజేపీ గెలుపుకోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో తోకల శ్రీనివాస్ రెడ్డి తరపున విస్తృతంగా ప్రచారం చేసి భారీ మెజారిటీతో బీజేపీని గెలిపించే బాధ్యతను తీసుకుంటానని తెలియజేశారు. అనంతరం అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ సీనియర్ నాయకులు బుక్క వేణుగోపాల్ అనుభవాన్ని ఎప్పటికీ గౌరవిస్తానని వివరించారు. పార్టీ టికెట్ కోసం చాలా మంది నాయకులు పోటీ పడ్డారని టికెట్ ఎవరికీ వచ్చినా బీజేపీ నాయకులు కలిసి పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో బుక్క వేణుగోపాల్ లాంటి గొప్ప నాయకులు చొరవ తీసుకొని ప్రచారం చేస్తే బీజేపీ గెలుపును ఎవరు ఆపలేరని వ్యాఖ్యానించారు. అందరం కలిసి పని చేయాలని, రాజేంద్రనగర్లో బీజేపీ జెండా ఎగరేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం ప్రజా ప్రతినిధిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమలుకాని హామీలిస్తున్న ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

- బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి
- ఎస్ పీసీ, ఆర్.సి.హెచ్ పి నందు ప్రచార కార్యక్రమంలో టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ : ఎం.డి.రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రుద్రంపూర్/ నవంబర్.18/ అక్షరం న్యూస్‌బీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వర రావు కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని టిబిజికెఎస్ కేజీఎం ఏరియా ఆధ్వర్యంలో ఎస్ పీసీ, ఆర్ సి హెచ్ పి నందు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ రజాక్ అధ్యక్షతన కార్మికులతో కార్నర్ మీటింగ్ జరిగినది. ఈ మీటింగ్ ను ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ వనమా వెంకటేశ్వర రావు కొత్తగూడెం ఏరియా కార్మికుల కోసం అనేక మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగినదని, అదేవిదంగా నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ సమస్యలను పరిష్కరిస్తున్న బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరడం జరిగినది. సీఎం కెసిఆర్ సింగరేణి కార్మికులకు అనేక వరాలు ప్రకటించడం జరిగినదని, వాటిని సింగరేణి కార్మికులు అనుభవించడం జరుగుచున్నదని, అట్టడుగు పేదప్రజానీకం కొరకు బీఆర్ ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేయడం జరుగుతుందని, అమలుకాని హామీలిస్తున్న ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ,కార్మికులకు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుండే వనమా వెంకటేశ్వర్ రావు కారు కుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమం టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్,11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, ట్రెజరర్ గోపు కుమార్,అనుక్ రాజ్, జనార్దన్, మైస రాజేష్, త్రిపాఠి,శంకరబాబు, ఉమేష్,రాదా కృష్ణ,పిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, ఎస్ కె గౌస్, నటరాజ్, సి హెచ్ కుమార్, మోహనరెడ్డి, జల్లి కిరణ్ ,పోశం శ్రీను, భరత్, సంజయ్ ,హరీష్ , శివ,తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు కరెంటు ఇచ్చే బిఆర్ఎస్‌ను ఆదరించండి - సీఎం కేసీఆర్

- పల్లా రాజేశ్వర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి
- అభివృద్ధి చేసి చూపిస్తాం
- కాంగ్రెస్ అధికారం ఉన్న రాష్ట్రాలలో 2000 పింఛన్ ఇచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా..



జనగామ, నవంబర్18, అక్షరంన్యూస్ : జనగామ నియోజకవర్గం చేర్యాలలో బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ రైతు వ్యవసాయం ప్రతి గ్రామం చల్లగుండాలే 24 గంటల కరెంటు ఇచ్చే బి ఆర్ఎస్ పార్టీని ఆదరించండి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి చేర్యాల జనగామను అభివృద్ధి చేసి చూపిస్తాం అని భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత సీఎం కేసీఆర్ అన్నారు శనివారం చేర్యాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన ప్రజా ఆశీర్వాద సభ లో ప్రసంగించారు ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు అబండాలు లొల్లులు తప్ప ఏమి లేదని అన్నారు ,నిలబడ్డ అభ్యర్థి గుణం గణం చూడాలన తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు ఎంతో అభివృద్ధి చేసుకున్నామని చేర్యాల జనగామలో చుక్కనీరు ఉండేది కాదని ఇప్పుడు ఎప్పుడు చూసినా చేర్యాల బచ్చన్నపేటలో చెరువుల్లో నిండుకుండలా నీరు ఉండి పాడి పంటలు పండుతున్నాయని అన్నారు తెలంగాణ ఉద్యమం కోసం పాటుపడలేదా బ్రతుకు బతుకు కోసం అప్పులు వలసలు ఎన్ని బోర్లు వేసినా చుక్క నీరు లేకుండా ఉండేది ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయేది ఇవన్నీ చూసే కదా రిజర్వాయర్ల ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకువస్తున్నామని అదేవిధంగా రానున్న రోజుల్లో గ్రామ గ్రామానికి సాగునీరు అందించి తీరుతామని అన్నారు.పింఛన్లు 1000 నుంచి 2000 వరకు ఇస్తున్నాం ఎన్నికలు అయిపోగానే 5000 వరకు పెంచుకుంటూ పోతామని అన్నారు తాము ఇస్తున్న పెన్షన్ ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వడం లేదని మహారాష్ట్ర ప్రజలు మన అభివృద్ధిని చూసి మహారాష్ట్రను కలుపుకోవాలని అంటున్నారని అన్నారు. చేర్యాల చైతన్య గడ్డ లద్దునూరు మద్దూరు మరువలేనన్నారు చేర్యాలలో హిందీ నేర్చుకున్నానని ఆ గురువును మరువలేనన్నారు చేర్యాల రెవిన్యూ డివిజన్ చేయాలని పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కోరారు తప్పకుండా పల్లా ను గెలిపించండి నెలరోజుల లోపునే డివిజన్ ఏర్పాటు చేస్తానని అన్నారు.ఈ ఆశీర్వాద సభలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి రాష్ట్ర నాయకుడు జల్లి సిద్దయ్య మున్సిపల్ చైర్మన్ జనగామ చేర్యాల మున్సిపల్ చైర్మన్లు జమున అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి ,మార్కెట్ చైర్మన్ లు సుంకరి మల్లేశం బలిదే సిద్ధి లింగం ఎంపీపీలు జెడ్పిటిసిలు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ గ్రామాల బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# సీఎం సభకు తరలి రండి..

### బీఆర్ఎస్ పార్టి జిల్లా అధ్యక్షులు జీవీ రామక్రిష్ణ రావు



కరీంనగర్, మానకొండూర్ నవంబర్ 18 (అక్షరం న్యూస్)

రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ రథసారథి

కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాల్గొననున్న ప్రజా ఆశీర్వాద సభను ఈ నెల 20 న మానకొండూరు నియోజకవర్గ%శీ% తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 10 గ%శీ%.లకు నిర్వహించే సభకు మానకొండూరు నియోజకవర్గం లోని ఆయా మండల, గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో పాటు మహిళలు యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ అధ్యక్షతన సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ప్రజాఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొంటారని అన్నారు.ఈ సభలో సీఎం కేసీఆర్ నియోజకవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి పనులతో పాటు చేపట్టబోయే అభివృద్ధి పనులు, నూతన సంక్షేమ పథకాలతో కూడిన వరాల జల్లులు, నూతన మేనిఫెస్టో కు సంబంధించి పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల సమక్షంలో వెల్లడించనున్నారు.ఈ ప్రజా ఆశీర్వాద సభకు దాదాపు 50 వేల మంది పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొననున్నట్లు తెలిపారు. సీఎం కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా వెనుకబడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, పట్టణ, గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధిలో ఎంతో పురోగతి సాధించామని, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి నేడు దేశంలోనే నెం.1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత మన సీఎం కేసీఆర్ ది అని పేర్కొన్నారు.రెండు సార్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఎమ్మెల్యే గా రసమయి బాలకిషన్ ను గెలిపించి అన్ని రంగాల అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు.నియోజక వర్గ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి...కాంగ్రెస్, బిజెపి పార్టీలో మాయ మాటలను నమ్మి మోసపోతే మళ్లీ గోసపడతామని, అభివృద్ధి కుంటుపడి మళ్లీ అంధకారం అవుతుందని పేర్కొన్నారు.3 వ సారి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి, కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ తో పాటు పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్ పూర్ లో బిజెపి పార్టీ నాయకుల ఇంటింటా ప్రచారం



రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్/ నవంబర్ :18

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోని బిజెపి ప్రచారం జోరుగా సాగుతోంది. నాయకులు కార్యకర్తలు,తమకు కేటయించిన గ్రామం లోని ఇంటిట ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివరం అల్మస్ పూర్ గ్రామంలో ప్రచారం చేస్తూ బిజెపి అభ్యర్థి రాణి రుద్రమను బరి మెజార్టీ గెలిపించలని ఇంటీటికీ తిరుగుతూ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో , బిజెపి నాయకులు,కృష హరి, సురేందర్ రెడ్డి, పెద్ద వేణి శ్రీనివాస్, ఉత్తం ఆంజనేయులు,సాయి, మహేష్, వంశీ, రాజు, విజయ్, తది తరులు పాల్గొన్నారు

## సీఎం సభ ఏర్పాట్లను సమీక్షించిన బోయినపల్లి వినోద్ కుమార్, జీవీ. రామకృష్ణారావు



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 18 (అక్షరం న్యూస్)

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం మానకొండూరు అసెంబ్లీ కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, బీ.ఆర్.ఎస్. జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, జెడ్పిటిసి సభ్యులు ఎంపీపీలు పార్టీ మండల అధ్యక్షులతో సమీక్షించారు.శనివారం మానకొండూరు మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో వినోద్ కుమార్, జెడ్పిటిసి సభ్యులు, పార్టీ నాయకులతో సమావేశమయ్యారు.ముఖ్యమంత్రి ఎన్నికల బహిరంగ సభను విజయవంతం చేసేందుకు భారీగా జన సమీకరణ చేయాలని వినోద్ కుమార్ పార్టీ నాయకులకు సూచించారు.మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని శంకరపట్నం, గన్నేరువరం, ఇల్లంతకుంట, మానకొండూరు, తిమ్మాపూర్, బెజ్జంకి మండలాల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని ఆయా మండలాల జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, నాయకులకు వినోద్ కుమార్ సూచించారు.సభా వేదిక ఏర్పాట్లను వినోద్ కుమార్ సమీక్షించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, జడ్పిటిసి సభ్యులు శేఖర్ గౌడ్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాగూడాలో బిఆర్ఎస్ ప్రచారం

### బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి నవంబర్ 18 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడా లో మాజీ కార్పొరేటర్ సాయి బాబా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని, రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అరికెపూడి గాంధీ అన్నారు. ప్రచార కార్యక్రమంలో కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఓటు విలువ ఎంతో గొప్పది

పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని

హైదరాబాద్,నవంబర్18((అక్షరం న్యూస్) ప్రతి ఓటు విలువైనదే.. పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగంపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. పట్టణ ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ పోలింగ్ నమోదు అవుతుందని విమర్శలు ఉన్నాయి. ఈ సారి ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలి. ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరులందరి బాధ్యత. మీరు ఓటు వేయండి.. ఇతరులు కూడా ఓటేసేందుకు ప్రోత్సహించండి. బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది. గడిచిన తొమ్మిదేండ్లలో తెలంగాణ ఉన్నత శిఖరాలకు చేరింది. భవిష్యత్‌లో అభివృద్ధి కొనసాగేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలి అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# ఆకట్టుకుంటున్న మంత్రి కేటీఆర్ ఫొటోలు

హైదరాబాద్,నవంబర్18అక్షరం న్యూస్:

తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎన్నికల వేళ బిజీబిజీగా గడుపుతున్నారు. వీలైనంతగా జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, టీవీ ఇంటర్వ్యూలతో తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇందులో భాగంగానే గత వారం నగరంలోని ప్రముఖ నీలోఫర్ కేఫ్‌లో సందడి చేసిన కేటీఆర్.. గతరాత్రి షాదాబ్ హోటల్‌కి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు. శుక్రవారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో రోడ్ షోలు ముగిసిన అనంతరం మంత్రి కేటీఆర్.. నేరుగా చార్మినార్ సమీపంలోని ఫేమస్ షాదాబ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. మంత్రిని చూసిన అక్కడున్న వారు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా బిర్యానీ ఆర్డర్ చేసిన మంత్రి కేటీఆర్.. సామాన్య ప్రజలతో కలిసి కూర్చొని తిన్నారు. అక్కడున్న వారితో కాసేపు సరదాగా ముచ్చటించారు. అనంతరం అక్కడి నుంచి మొజంజాహీ మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ ఫేమస్ ఐస్ క్రీమ్ షాపులో ఐస్‌క్రీమ్ రుచి చూశారు. కేటీఆర్ రాకతో ఆ రెండు ప్రాంతాలు సందడిగా మారిపోయాయి. మంత్రిని చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు, కరచాలనం చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు. ఈ ఆకస్మిక పర్యటనలో ప్రభుత్వ పనితీరు గురించి ప్రజలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలను కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.

## నేను భాగానే ఉన్నా : కల్వకుంట్ల కవిత

జగిత్యాల,నవంబర్18అక్షరం న్యూస్: జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం ఇటిక్యాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వల్ప అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. దీంతో ఆమె ఎన్నికల ప్రచార వాహనాన్ని దిగి స్థానికంగా ఉన్న ఓ కార్యకర్త ఇంట్లో విశ్రాంతి తీసుకున్నారు. కాసేపటి తర్వాత కవిత తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. నేను ఆరోగ్యంగానే ఉన్నాను. చిన్నారితో కాసేపు ముచ్చటించిన తర్వాత మరింత ఉత్సాహం వచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నాను అని పేర్కొన్నారు. చిన్నారితో ముచ్చటిస్తున్న వీడియోను ఆమె పోస్ట్ చేశారు. డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురై కాసేపు విశ్రాంతి తీసుకున్న కల్వకుంట్ల కవిత ప్రచారాన్ని యధావిధిగా కొనసాగించారు. ఇటిక్యాలలో నిర్వహించిన రోడ్డు షోలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కు మద్దతుగా కవిత ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత మాట్లాడుతున్న సమయంలో కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో తన భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేసి, కిందకు దిగారు కవిత.

## మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్




హైదరాబాద్,నవంబర్18(అక్షరం న్యూస్: : మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో టీపీసీసీ కార్యదర్శి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంత్రి కేటీఆర్ అమరేందర్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌ను వీడి సొంత గూటికి రావడం సంతోషంగా ఉందని అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018, 2023 ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తామని చెప్పడంతోనే కన్నతల్లి లాంటి బీఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు నిన్న మీడియాలో సమావేశంలో అమరేందర్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందని, తనకు కాకుండా ఇతరులకు టికెట్ కేటాయించి అవమాన పర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో అందరం కలిసి గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తనను నమ్ముకొని వెంట వచ్చిన నాయకులు, కార్యకర్తలకు బీఆర్‌ఎస్‌లో తప్పక న్యాయం జరుగుతుందన్నారు.

## కాంగ్రెసోళ్లు మళ్లీ కష్టాలే, కన్నీళ్లే

### ధరణి ఎత్తేస్తే మళ్లీ రైతులు గోస పడతారు : మంత్రి కేటీఆర్

కామారెడ్డి,నవంబర్18(అక్షరం న్యూస్:: కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేసి, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని అంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తెలిపారు. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు తమకు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గం పెద్దమల్లారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ధరణి పోర్టల్‌ను ఎత్తేసి పట్వారీ వ్యవస్థ తీసుకురావాలని కాంగ్రెసోళ్లు అంటున్నారు. పట్వారీలను తీసుకొచ్చి మళ్లీ మన జీవితాలను ఆగం చేస్తారట..? రైతులను చావగొట్టి దళారుల రాజ్యం తెస్తామని అంటున్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్‌కు ఓటేయండి. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు మాకు ఓటేయండి. ధరణిలో కూడా ఇబ్బందులు ఉండొచ్చు. ఏమన్నా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే మంచిగా చేసుకుందాం. ఎలుకలు ఉన్నాయని చెప్పి ఇల్లును కాలబెట్టుకోం కదా..? ధరణి కూడా 90 శాతం మంచిగా ఉన్నది. ఆ పది శాతం కూడా సరి చేసుకుందాం. పాత పట్వారీ వ్యవస్థ వద్దు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్నటికైనా మనోడు మనోడు అయితడు.. మందోడు మందోడు అయితడు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ రాహుల్, మోదీకి ఉంటదా..? మరి మనోడిని గెలిపించుకుందామా..? లేకపోతే ఢిల్లీ వాళ్లను నెత్తి మీద పెట్టుకుందామా..? ఆలోచించండి. కామారెడ్డికి వస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించండి. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయి. కేసీఆర్ వచ్చిండు అంటే బ్రహ్మాండమైన అభివృద్ధి ప్రతి గ్రామంలో జరుగుతుంది. మీ పొలాలకు కాళేశ్వరం నీళ్లు వస్తాయి. ఇప్పటికే కాళేశ్వరం జలాలు మంచిప్ప దాకా వచ్చాయి. రాబోయే ఏడాదిలో మీదాకా తీసుకొచ్చే బాధ్యత నాది. మీ అందరి ఆశీర్వాదం కేసీఆర్‌కు ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. పెద్దమల్లారెడ్డికి వస్తుంటే వడ్లు కుప్పలు కుప్పలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ హయాంలో ఇట్ల వడ్ల రాశులు కనిపించాయా..? గతంలో కరెంట్ కష్టాలు ఉండే. అన్ని మంచిగా చేసుకుంటుంటే ఇవాళ కాంగ్రెసోళ్లకు మనసున పడుతలేదు. మళ్లా ఆగం చేసేందుకు యత్నిస్తున్నారు. ఈ రెండు టర్మ్‌ల్లో మంచి పనులు చేసుకున్నాం. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులను పట్టించుకోలేదు. గతంలో పెన్షన్లు ఇవ్వకపోతే కాంగ్రెసోడిని అడిగినోడు లేడు. చేసింది లేదు. ఇవాళ ఇచ్చేతోని తిడుతున్నారు. నడిచే ఎద్దునే పొడుస్తం కానీ దున్నపోతును పొడవం కదా అంటున్నారు. మీకు కూడా వస్తాయి పెన్షన్లు, తెల్ల కార్డులు వస్తాయి. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆర్. కలిసొచ్చే కాలానికి నడిచిచొచ్చే కొడుకు వస్తడట. అట్ల కేసీఆరే మీ దగ్గరికి వచ్చిండు కామారెడ్డికి. అన్నీ మీకు సౌలత్‌లు అవుతాయి. కాని పనేమీ ఉండదు. కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావొద్దు అని కేటీఆర్ సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్‌కు ఓటమి భయం

- ఆంధ్రా ప్రాంత తెలుగుదేశం నాయకులతో కలిసి సోషల్ మీడియా వేదికగా తనపై విష ప్రచారం. ..
- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.
- శ్రీకాకుళం విజయవాడ నుండి దుండగులను రప్పించిన మక్కాన్ సింగ్.
- ప్రశాంతంగా ఉన్న రామగుండంలో అలజడులు సృష్టిస్తున్న మక్కాన్సింగ్.
- ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పై ఎమ్మెల్యే ఫిర్యాదు.




గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 18/ అక్షరం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఓటమి భయంతో ఆంధ్రా ప్రాంత తెలుగుదేశం నాయకులతో కలిసి సోషల్ మీడియా వేదికగా తనపై విషం కక్కుతున్నాడని బిఆర్ఎస్ అభ్యర్థి,రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ పోటీ చేసిన అభ్యర్థులు పార్టీలు వేరైనా అన్నదమ్ముల్లా హుందాగా ప్రచారం చేసుకొనేవారని,తాము గెలిస్తే చేయనున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించే వారన్నారు. కాని నేడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న మక్కాన్ సింగ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని టిడిపి యువజన నాయకుడు నాగశ్రావణ్ కిలారు సంస్థ పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ ద్వారా జిడికే డిజర్వ్ బెటర్ పేరిట ఫేస్ బుక్ వాల్ పై మార్ఫింగ్ చేసిన తన పోటోలను నీచమైన కామెంట్స్,పాటలతో పోస్ట్ చేయిస్తున్నాడని ఆరోపించారు.వారికి మక్కాన్ సింగ్ ఐడి,మెయిల్ తో పేమెంట్ పంపిస్తున్నారన్నారు. న్యూస్ ఏజెన్సీ ద్వారా ఎవరైనా తనకు సంబంధించిన ప్రచారం చేసుకోవచ్చుగానీ,ఆ ఫేస్ బుక్ వాల్ పై ఆయన ఫోటోలు,మేనిఫెస్టోకన్నా మార్ఫింగ్ చేసిన తన ఫోటోలు,నీచమైన కామెంట్లను మాత్రమే పోస్ట్ చేస్తున్నారన్నారు.వాటిని కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ తన అనుచరులతో షేర్ చేయిస్తూ నిరాధార ఆరోపణలతో ఉద్యమకారుడినైన తన క్యారెక్టర్ పై బురదజల్లి,ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నాడన్నారు.మాస్క్ లు ధరించిన కొందరు ప్రాంతేతరులు,గుర్తు తెలియని దుండగులు చౌరస్తాలో, రద్దీ ప్రాంతాలలో,తనపై దుష్ప్రచారం చేసే ఇతర ప్రాంతాలలో ముద్రించిన కరపత్రాలు పంచడం, ఫ్లెక్సీలు కట్టడం చేశారన్నారు.తమ కార్యకర్తలు వారిని గుర్తించేలోగా పారిపోయారన్నారు.వాటికిసంబధించిన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయని,ఈ విషయాలన్నీ ఆర్వో కు ఫిర్యాదు చేస్తామన్నారు.రాజకీయ నాయకుడంటే ప్రజల మనసులు గెలవాలి,ప్రజల అభిమానం పొందాలి, మెప్పు పొంది గెలవాలి, అంతేగానీ నిరాధార ఆరోపణలతో దుర్మార్గమైన కుట్రలకు పాల్పడడం అనైతికమని,అలాంటి వారు దేనికైనా తెగిస్తారని,తాము గెలవడం కోసం ఇంకా ఎలాంటి నీచానికి పాల్పడుతారోనని ఆందోళన వ్యక్తం చేసారు.శాంతియుతమైన ఈ ప్రాంతంలో చిచ్చు పెట్టే కుట్రల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు.ప్రతి ఇంటికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన ప్రజారంజక మేనిఫెస్టో,తాను చేసిన అభివృద్ధి పనులే తనను భారీ మెజారిటీతో మరోమారు గెలిపించబోతున్నాయన్నారు అనంతరం బిజేపి జిల్లా నాయకులు రాచకోండ కోటేశ్వర్,నర్సింగ్ లు ఎమ్మెల్యే సమక్షంలో బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

ఈ విలేఖరుల సమావేశం లో రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పి.టి.స్వామి,కౌశిక హరి, గోపు అయిలయ్య యాదవ్,తానిపర్తి గోపాల్ రావు, నడిపెల్లి మురళీధర్ రావు,చెరుకు బుచ్చిరెడ్డి,తోడేటి శంకర్ గౌడ్,అచ్చ వేణు,జక్కుల తిరుపతి,సింహాచల రత్నాకర్,మొగిలి,నారాయణదాసు మారుతి,సమ్మెట స్వప్న, కో ఆప్షన్ మెంబర్ రఫిక్,బెంద్రే నాగభూషణ్ గౌడ్, గోవర్ధన్ శాస్త్రి,శ్రీనివాస్,కంది చంద్రయ్య, బిక్కినేని నర్సింగరావు, గాదం నందు,దుబాసి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణియులకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

- కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం.
- రామగుండంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం.
- రామగుండం మరింతగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ను గెలిపించాలి.
- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 18/అక్షరం న్యూస్:

సింగరేణియులకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం,రాష్ట్రంలో ప్రజలందరూ ఒక తాటిపైకి వచ్చి బిఆర్ఎస్ ను అధిక మెజార్టీతో గెలిపించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని, రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం ఆర్జీ-1 పరిధిలోని 2వ బొగ్గుగని వద్ద కార్మికులను కలుసుకుని మాట్లాడారు.బిఆర్ఎస్ ను గెలిపించాలని రామగుండంలోని ప్రజలందరూ కూడా ఒకతాటిపై ఉన్నారని,కార్మికులు కూడా బిఆర్ఎస్ గెలుపులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు ప్రతిపక్ష పార్టీలు కుట్రలకు తెర లేపుతున్నారని అన్నారు.సింగరేణి యాజమాన్యం ఎలక్షన్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ పేరిట కార్మికులను కలవకుండా చేయడం చాలాదుర్మార్గమని ఆయన అన్నారు.ఇప్పటివరకు ఈ ప్రాంతంలోని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిలబడి కొట్లాడి పోరాటం చేశామని అన్నారు.తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు.గతంలో కార్మిక హక్కులను కాలరాసిన

జాతీయ సంఘాలను,జాతీయ పార్టీలను ప్రశ్నిస్తూ బుద్ధి చెబుతున్నటువంటి ఈ తరుణంలో కార్మికులను చైతన్యం చేయడం కోసం కార్మికులను కలవడం కోసం వస్తే ఇటువంటి నియమ నిబంధనలు పెట్టడం అనేది నిజంగా దారుణమన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమంలో జైల్లో పెట్టినా కేసులు పెట్టినా కూడా మేము ఉద్యమాన్ని ఆపలేదని అన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని అన్నారు.ఈ రాష్ట్రం కోసం పోరాటం చేసిన కెసిఆర్ నాయకత్వంలోనే ఈ తెలంగాణ అభివృద్ధి చెందుతుందని కార్మికుల్లో నమ్మకం ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు.బంగారు తెలంగాణ నిర్మాణం చేయడం ముఖ్యమంత్రి కెసిఆర్ కి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.బంగారు తెలంగాణ నిర్మాణం కార్యాచరణలో కార్మికులందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ ప్రాంత పేద ప్రజల సంక్షేమం కోసం మూడోసారి ముచ్చటగా కేసీఆర్ ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు.

రామగుండం నియోజకవర్గంలో ఉన్న ప్రాంతంను అభివృద్ధి చేయడంతో పాటు శాశ్వత మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల, సివిల్ జడ్జి కోర్టు, సబ్ రిజిస్టర్ కార్యాలయాలను రామగుండంలో ఏర్పాటు చేశామని అన్నారు.అదేవిధంగా టూరిజం పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తున్నటు ఆయన తెలిపారు.అదేవిధంగా ప్రతి కార్మిక కుటుంబానికి మిషన్ భగీరథ లాగా స్వచ్ఛమైన నీటిని ఏర్పాటు అయ్యేలా చేస్తానని, కార్మిక కుటుంబం కోసం అన్ని ఏరియాల్లో పార్కులను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రామగుండం నియోజకవర్గాన్ని ఐటీ పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి వర్యులు కెటి రామారావు గారు రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన వాగ్దానానికిఅనుగుణంగా బిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఈ ప్రాంతంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్,టీబీజీకేస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య,గండ్ర దామోదర్ రావు, జావిద్ పాష, కనకం శ్యామ్సన్,మండ రమేష్,మల్లారెడ్డి, వెంకటేశం, వడ్డేపల్లి శంకర్,కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, నారాయణదాసు మారుతి,కౌటం బాబు,నూతి తిరుపతి,దేవి లక్ష్మీ నరసయ్య,జిమ్మీ బాబు,నీరటి శ్రీనివాస్,దండు రవి,జిట్ట వేణి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తికి ఒక అడుగు దూరంలో ఉన్నాము: హార్దిక్ పాండ్యా

హైదరాబాద్,నవంబర్18అక్షరం న్యూస్:

నేడు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఇండియా-ఆస్ట్రేలియా మధ్య వరల్డ్ కప్ ఫైనల్ పోరు జరగనుంది. ఈ మ్యాచ్ కోసం భారత అభిమానులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉంటే.. ఫైనల్ మ్యాచ్ కు ముందు టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక సందేశం ఇచ్చాడు. "మేము ఇప్పటివరకు చేసిన ప్రతిదీ మా వెనుక సంవత్సరాల కృషికి క్రెడిట్. మేము ఇప్పుడు కీర్తికి ఒక అడుగు దూరంలో ఉన్నాము, మేము చిన్నప్పటి నుండి కలలుగన్న కలను నిజం చేయండి "అని పాండ్యా అన్నాడు. కప్‌ను తమ కోసం మాత్రమే కాకుండా.. బిలియన్ భారతీయ ప్రజల కోసం కప్ ను తీసుకురావాలని జట్టును కోరాడు. "కప్ ఎత్తడం మన కోసమే కాదు, మన వెనుక ఉన్న బిలియన్ల మంది ప్రజల కోసం. నా ప్రేమ, హృదయం ఎల్లప్పుడూ మీతో ఉంటుంది. ఇప్పుడు కప్పును ఇంటికి తెచ్చుకుందాం. జై హింద్" అని పాండ్యా సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఇదిలా ఉంటే.. హార్ధిక్ పాండ్యా బంగ్లాదేశ్ మ్యాచ్ లో గాయపడిన విషయం తెలిసిందే. దీంతో అప్పటినుంచి జట్టుకు దూరంగా ఉంటున్నాడు. పాండ్యా స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణను జట్టులోకి తీసుకున్నారు.

## ఫైనల్ మ్యాచ్‌కు ఢిల్లీ టూ అహ్మదాబాద్ స్పెషల్ ట్రైన్

హైదరాబాద్,నవంబర్18అక్షరం న్యూస్:

స్వదేశంలో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్ అంటే ఎంత ఖర్చు పెట్టైనా స్టేడియంకు వెళ్లి చూడాల్సిందే అంటున్నారు క్రికెట్ అభిమానులు. ఈ క్రమంలో వేరే రాష్ట్రాల నుంచి అహ్మదాబాద్?కు వెళ్లేందుకు ఏది దొరికితే అందులో వెళ్తున్నారు. ఇదిలా ఉంటే.. అహ్మదాబాద్ వెళ్లేందుకు విమానయాన ఛార్జీలు విపరీతంగా పెంచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ఫైనల్ పోరు కోసం.. ఇప్పటికే అభిమానులు అహ్మదాబాద్ కు భారీగా చేరుకుంటున్నారు. ఇదిలా ఉంటే.. ఈరోజు నుంచి న్యూఢిల్లీ టూ అహ్మదాబాద్‌కు ప్రత్యేక రైలును నడుపుతోంది భారతీయ రైల్వే. ప్రస్తుతం విమాన టిక్కెట్ల ధరలు ఆకాశాన్నంటిన క్రమంలో క్రికెట్ అభిమానులకు రైల్వే తరలింపు బిగ్ రిలీఫ్ ఇచ్చే వార్త. అహ్మదాబాద్ వెళ్లాలంటే రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు విమాన ఛార్జీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో.. రైల్వేశాఖ కీలక నిర్ణయంతో అహ్మదాబాద్ వెళ్లే ప్రయాణికులకు ఉపశమనం లభిస్తుంది. కాగా, ఈ స్పెషల్ ట్రైన్ టికెట్ ధర గురించి మాట్లాడితే.. స్లీపర్‌కు రూ.620. ఫస్ట్ ఏసీ కోసం ప్రయాణికులు రూ.3490 చెల్లించాల్సి ఉంటుంది. ఇది కాకుండా.. 3 %ూాజ% ఎకానమీ, 3 %ూాజ% సీట్ల ధర రూ.1525, రూ.1665గా ఉంది. ఈ స్పెషల్ ట్రైన్ ఈరోజు సాయంత్రం ఢిల్లీ నుంచి అహ్మదాబాద్‌కు బయలుదేరుతుంది. రేపు ఉదయం అక్కడికి చేరుకుంటుంది. ఫైనల్ మ్యాచ్ అనంతరం ఈ రైలు మధ్యాహ్నం 2.30 గంటలకు మళ్లీ ఢిల్లీకి బయలుదేరుతుంది. దీంతోపాటు ముంబై నుంచి అహ్మదాబాద్ మధ్య మూడు స్పెషల్ ట్రైన్లను నడుపుతోంది భారతీయ రైల్వే.

## ట్రోఫీతో ఫోజులిచ్చిన రోహిత్-కమిన్స్..



హైదరాబాద్,నవంబర్18అక్షరం న్యూస్:

ప్రపంచకప్ చివరి మ్యాచ్ ఆదివారం, నవంబర్ 19న జరగనుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈ మ్యాచ్‌ను ప్రత్యేకంగా ఉంచేందుకు ఐసీసీ, బీసీసీఐ పక్కా ప్లాన్‌తో ముగింపు వేడుకలు సిద్ధం చేస్తున్నాయి. ఈమేరకు ఇప్పటికే ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. వన్డే ప్రపంచకప్ సమరానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. అంతకుముందు శనివారం, రెండు జట్ల కెప్టెన్లు ప్రపంచ కప్ ట్రోఫీతో ఫొటోషూట్‌తో సందడి చేశారు. ఐసీసీ టోర్నీలో భాగంగా జరుగుతున్న ఈ ఫొటో షూట్ లో పలు రకాలుగా పోజులివ్వడం విశేషం. అహ్మదాబాద్‌లోని అదాలాజ్ స్టెప్‌వెల్ మెమోరియల్‌లో జరిగిన ఫొటోషూట్ ఫొటోలను %×జజ% సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేసింది. డిఫరెంట్ మూడ్‌లో వచ్చిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. ఈ ఫొటోషూట్ నిర్వహించిన అదాలాజ్ స్టెప్‌వెల్ మాన్యుమెంట్ 1498లో నిర్మించారు. ఇది గుజరాత్‌లోని అత్యుత్తమ నిర్మాణ స్మారక కట్టడాలలో ఒకటిగా నిలిచింది. ఈ స్మారక చిహ్నం 5 అంతస్తుల నిర్మాణంలో ప్రత్యేకంగా ఉంటుంది. అహ్మదాబాద్ నగర శివార్లలో ఉన్న అదలజ్ స్టెప్‌వెల్ గుజరాత్ గొప్ప సంస్కృతికి చిహ్నంగా, ప్రధాన పర్యాటక కేంద్రంగా మారింది. వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం, నవంబర్ 19న జరగనుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ పోరులో భారత్, ఆస్ట్రేలియా తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

## పరుగుల వర్షం కురిసే అవకాశాలు తక్కువే

హైదరాబాద్,నవంబర్18అక్షరం న్యూస్:

12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడేందుకు టీమ్ ఇండియా ఒక్క అడుగు దూరంలోనే ఉంది. నవంబర్ 19 ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్ కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా మంచి ఫామ్‌లో ఉందని, ఆస్ట్రేలియాను ఓడించడం ఖాయమని చెబుతున్నారు. అయితే, అహ్మదాబాద్ పిచ్ ఎలా ఉంటుంది? మరి ఆ పిచ్‌పై టీమ్‌ఇండియా ముందుగా బ్యాటింగ్ చేస్తే ఎన్ని పరుగులు సాధిస్తే గెలుస్తుందనేది అందరిలోనూ ఉత్కంఠ రేపుతోంది.ప్రపంచ క్రికెట్‌లోనే అతిపెద్ద మ్యాచ్ ఆదివారం నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ శుక్రవారం నవంబర్ 17న స్టేడియానికి చేరుకుని పిచ్‌ని పరిశీలించారు. టాస్ గెలిస్తే ఈ పిచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేయాలా లేదా బౌలింగ్ చేయాలా అనే ప్రశ్నకు ఈ జోడీ ఇప్పటికే సమాధానం కనుగొన్నారు. కానీ, వార్తా సంస్థ %ూు×% నివేదించిన ప్రకారం, ఫైనల్ కొత్త పిచ్‌పైనా లేదా ఇప్పటికే ఉపయోగించిన పిచ్‌పైనా అనేది ప్రస్తుతం తేలలేదు. ఫైనల్‌కు పిచ్ తయారీ బాధ్యతలను బీసీసీఐ చీఫ్ క్యూరేటర్ ఆశిష్ భౌమిక్, తపోష్ ఛటర్జీకి అప్పగించారు.

# ఫైనల్ పోరులో కీలక మార్పులు..???

హైదరాబాద్,నవంబర్18అక్షరం న్యూస్:

వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్?కు మరికొన్ని గంటలే మిగిలి ఉంది. రేపు జరగనున్న టైటిల్ పోరులో ఇండియా-ఆస్ట్రేలియా అమీతుమీ తేల్చుకోనున్నాయి. స్వదేశంలో జరుగుతున్న వరల్డ్ కప్ కావున.. టైటిల్ గెలుచుకోవాలనే ఆశతో భారత్ ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా టైటిల్ గెలిచి వరల్డ్‌కప్ చరిత్రను పునరావృతం చేయాలని పట్టుదలతో ఉంది. ఇదిలా ఉంటే.. ఫైనల్ మ్యాచ్ కోసం టీమిండియాలో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. ఒక మార్పుతో రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. పేసర్ మహ్మద్ సిరాజ్ స్థానంలో వెటరన్ రవిచంద్రన్ అశ్విన్‌కు అవకాశమివ్వాలని టీమిండియా మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియాపై అశ్విన్‌కు మంచి రికార్డు ఉండడంతో తుది జట్టులోకి తీసుకురావాలని హెడ్‌కోచ్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఆర్.అశ్విన్ ఈ టోర్నీలో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఆడాడు. లీగ్ దశలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో అశ్విన్ ఆడగా.. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 8 ఓవర్లు



వేసిన అశ్విన్.. 34 పరుగులిచ్చి ఒక్క వికెట్ తీశాడు. ఈ క్రమంలో మరోసారి అతడి అనుభవాన్ని ఉపయోగించుకోవాలని టీమిండియా మేనెజ్‌మెంట్ ఆలోచిస్తోంది. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ముందు అశ్విన్ కూడా నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. దీంతో అతడు ఫైనల్ మ్యాచ్‌కు తుది జట్టులోకి రావడం దాదాపు ఖాయమన్పిస్తోంది.

ఫైనల్ మ్యాచ్ భారత తుది జట్టు(అంచనా): రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్

# నేడే ప్రపంచ కప్ తుది పోరు

- కప్పు కోసం భారత్, ఆస్ట్రేలియా సమరం
- అహ్మదాబాద్ వేదికగా రసవత్తర పోటీ
- భారీగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు
- గ్రహాలు మనకే అనుకూలం అంటున్న జ్యోతిష్యులు
- భారత్ గెలిస్తే ఉద్యోగులకు వందకోట్ల నజరానా
- ప్రకటించిన ఆస్ట్రోటాక్ సీఈవో పునీత్ గుప్తా



అహ్మదాబాద్,నవంబర్18అక్షరం న్యూస్:

వన్డే ప్రపంచకప్ తుది దశకు చేరుకుంది. ఆదివారం గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ కోసం ప్రపంచమంతా కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తోంది. మరికొద్ది గంటల్లో మొదలయ్యే ఈ మ్యాచ్ కోసం భారీగా ఏర్పాట్లు చేశారు.

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ తుది సమరం అంగరంగ వైభవంగా జరగనుంది. కల్చరల్ ఈవెంట్లు, డ్యాన్సులు, పటాకుల మోతతో స్టేడియం మార్మోగనుంది. టీమిండియా గెలవాలని అభిమానులు ప్రత్యేకంగా పూజలు చేయిస్తున్నారు. మరోవైపు టీమిండియా కచ్చితంగా విశ్వవిజేతగా నిలుస్తుందని విశ్వసిస్తున్నారు. జ్యోతిష్యులు కూడా గ్రహాలు టీమిండియాకు అనుకూలంగా ఉన్నాయని అంటున్నారు. ఈ క్రమంలో ఇరు జట్లు వ్యూహాల్లో మునిగి ఉన్నాయి. టాస్ గెలిస్తే ఏం చేయాలి....ఓడితే ఏం చేయాలన్న దానిపై ఇప్పటికే ఇరు జట్లు చర్చించి నిర్ణయం తీసుకున్నాయి. దీనికితోడు అహ్మదాబాద్ స్టేడియం క్రిక్కిరిసి పోగలదని భావిస్తున్నారు. లక్షకు పైగా ప్రేక్షకులు హాజరు కానున్నారు. కోట్లాదిమంది టీవీలకు అతుక్కుపోనున్నారు. పలు పెద్ద కంపెనీలు, హోటళ్లు పెద్దపెత్త స్క్రీన్లు ఏర్పాటు చేసి ఆకట్టుకునే ప్రయత్నాల్లో ఉన్నాయి. 2003 తర్వాత ఈ రెండు జట్లు వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆడటం ఇది రెండోసారి. దీంతో ఆస్ట్రేలియాపై ప్రతీకారం తీర్చుకోవాలని టీమిండియా అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. 2003లో ఆస్ట్రేలియా 10 మ్యాచ్‌లలో గెలిచి ఫైనల్‌కు రాగా.. టీమిండియా 8 మ్యాచ్‌లలో గెలిచి ఫైనల్ చేరింది. అప్పుడు ఆస్ట్రేలియా మూడోసారి ప్రపంచకప్ గెలిచింది. ఇప్పుడు రివర్స్‌లో టీమిండియా 10 మ్యాచ్‌లు గెలిచి ఫైనల్ సమరానికి రాగా.. ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌లు గెలిచి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు టీమిండియా గెలిస్తే మూడోసారి విశ్వవిజేత కానుంది. దీంతో ఇండియాదే ప్రపంచకప్ అని అభిమానులు విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలో వన్డే ప్రపంచకప్ తుది సమరానికి మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. ఇటు భారత్, అటు ఆస్ట్రేలియా మరోసారి విశ్వవిజేతగా నిలవాలని ఉవ్విళ్లూరుతున్నాయి. ఈ రెండు జట్లలో ఏ టీమ్ గెలుస్తుందోనని అభిమానులు కూడా టెన్షన్ పడుతున్నారు. అయితే టీమిండియాదే ప్రపంచకప్ అని ఓ ప్రముఖ జ్యోతిష్యుడు స్పష్టం చేయడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ జ్యోతిష్యుడు సుమిత్ బజాజ్ టీమిండియానే ప్రపంచకప్ గెలుస్తుందని.. అయితే ఈ మ్యాచ్ అత్యంత కఠినంగా ఉండబోతుందని తెలిపారు. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ టీమిండియాకు కఠినంగా ఉన్నప్పటికీ గెలుపు మాత్రం దక్కుతుందని సుమిత్ బజాజ్ పేర్కొన్నారు. మరోవైపు ప్యాట్ కమిన్స్ తీసుకున్న నిర్ణయం ఆస్ట్రేలియా ఓటమికి దారితీస్తుందని ప్రముఖ జ్యోతిష్యుడు సుమిత్ బజాజ్ అంచనా వేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు మ్యాచ్ తర్వాత ప్యాట్ కమిన్స్ కూడా చింతిస్తాడని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ టాస్ గెలిస్తే ప్యాట్ కమిన్స్ ఫీల్డింగ్ తీసుకునే అవకాశం ఉందని సోషల్ మీడియాలో నెటిజన్‌లు అభిప్రాయ పడుతున్నారు. కాగా ఇప్పటికే భారత్, ఆస్ట్రేలియా జట్లు అహ్మదాబాద్ చేరుకుని ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రోట్రాక్ సీఈవో పునీత్ గుప్తా సంచలన ప్రకటన చేశారు. ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్టాత్మక్ ÷నైల్ పోరులో భారత్ గెలవాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఒకవేళ భారత్ గెలిస్తే తమ కంపెనీ వినియోగదారులకు రూ.100 కోట్లు పంపిణీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. కాగా 2011లో టీమిండియా ప్రపంచకప్ గెలిచిన సమయంలో తాను కాలేజీలో చదువుకుంటున్నానని.. తన జీవితంలో అత్యంత ఆనందక్షణాల్లో అదొకటి అని ఆస్ట్రోట్రాక్ సీఈవో పునీత్ గుప్తా అన్నారు. ఆ రోజు రాత్రంతా మ్యాచ్ గురించే మాట్లాడుకున్నామని.. మ్యాచ్‌లో మన జట్టు వ్యూహం గురించే చర్చించుకున్నామని ఆయన గుర్తుచేసుకున్నారు. మ్యాచ్ ముందు రోజు అయితే ఎవరు గెలుస్తారా అంటూ సరిగ్గా నిద్ర కూడా పోలేదన్నారు. అలాంటి ఆనందం మరోసారి దక్కాలని కోరుకుంటున్నానని పునీత్ పేర్కొన్నారు. అందుకే ఈసారి మన దేశం ప్రపంచకప్ గెలిస్తే ఆ ఆనందాన్ని తమ యూజర్లతో కలిసి పంచుకోవాలనే తాను రూ.100 కోట్లు పంపిణీ చేస్తానని ప్రకటించినట్లు పునీత్ వివరించారు. దేశ ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. పలు కంపెనీలు పెద్ద తెరలు ఏర్పాటు చేసి ప్రజలు మ్యాచ్ వీక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

# తెలంగాణ బతుకు గతంలో బచ్చన్నపేట చెరువు

- చేర్యాల చైతన్యం ఉన్న గడ్డ
- బిఆర్ఎస్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం
- రెవన్యూ డివిజన్, ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు
- చేర్యాల సభలో సిఎం కెసిఆర్

చేర్యాల,నవంబర్18అక్షరం న్యూస్: సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రజల గతి, బతుకు బచ్చన్నపేట చెరువోలెనే ఉండేదని సీఎం కేసీఆర్ అన్నారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై.. భారీగా హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'చేర్యాల బాగా చైతన్యం ఉన్న గడ్డ. చేర్యాల నాకు ఇష్టమని రాజేశ్వర్‌రెడ్డి చెప్పిండు. నింజనే నాకు ఇష్టం. మీకు తెల్వది. ఇక్కడ గుడిలో నా క్లాస్‌మేట్లు రారా..పోరా అని పిలుచుకునేటోళ్లే కొన్ని వందలమంది ఈ ప్రాంతంలో ఉన్నరు. లద్దునూరు, మద్దునూరులో, తరిగొప్పులలో ఎంతోమంది ఉన్నరు. వాళ్లంతాకు నా ప్రాణమిత్రులు' అని సీఎం కేసీఆర్ తెలిపారు. నేను సిద్దిపేటలో ఇంటర్మీడియట్ చదుకునేటప్పుడు చేర్యాలలో హిందీ చెప్పే సార్ ఉండే. సైకిల్ మీద రోజు వచ్చిపోతుండేవాడిని. సైకిల్ మీద రోజు చేర్యాలకు సిద్దిపేట నుంచి వచ్చి హిందీ నేర్చుకొని పోయిన. హిందీ విశారద నేను పాస్ అయ్యింది చేర్యాల నుంచే. ఇది చాలామందికి తెలియదు. చేర్యాల సార్ దగ్గర చదువుకొనే.. పాస్ అయ్యాను. అందుకే నాకు బయటకుపోతే హిందీ మాట్లడతుంది. అందరి లెక్క పరేషాన్ కాను. హిందీలో మాట్లాడమంటే గంటలో మాట్లాడుతనేను. అది చేర్యాలపెట్టిన భిక్షనే. చేర్యాల ఒకప్పుడు సమితి ఉండే. నియోజకవర్గం ఉండేది. ఆ వెలితి కొద్దిగా కనిపిస్తుంది. బాధతో ఉన్నరు. అందుకే రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నరు. మీరు రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించండి.. నెల రోజుల్లో రెవెన్యూ డివిజన్ చేయించి బ్రహ్మాండంగా ప్రారంభం చేస్తాం' అని హామీ ఇచ్చారు సీఎం కేసీఆర్. రాజేశ్వర్‌రెడ్డి చాలా తెలివికల్లోడు. ఉన్నత విద్యావంతుడు. కమ్యూనిస్ట్ పార్టీల్లో పనిచేసినోడు. ప్రజాసమస్యలపై అవగాహన ఉన్నోడు. కానీ గింత హుషారున్నడి నాకు తెల్వది. చేర్యాలకాడ ఓ సభ పెడితే సరిపోతదన్నడు. ఈడికచ్చినంక మందిలో నిలబెట్టి ఈ కాలేజీ కావాలని.. ఆ కాలేజీ కావాలని.. దొడ్లెకు వచ్చిన గోద పెండపెట్టదా? అన్నట్టు.. తప్పించుకోరాదు కదా? మందిలో నిలబెట్టి ఇవన్నీ ఇస్తవా లేదా? ఏం చేయాలి నేనిప్పుడు మరి? ఆయన అడుగుతున్నడు. రాజేశ్వర్‌రెడ్డి గన్ని కాలేజీ కేసీఆర్‌ను అడిగిండంటే రాజేశ్వర్‌రెడ్డికి ఆ ధైర్యం ఎక్కడిది? ఆయనకు తెలుసు తెలంగాణ గవర్నమెంట్ ఏందీ.. కథేంది అన్నీ తెలుసు. పదేళ్లుగా ఎమ్మెల్సీగా ఉన్నడు. రోజు నా ఇంట్లనే ఉంటడు. కాబట్టి ప్రభుత్వం ఏం నడుస్తున్నదో ఆయనకు తెలిసింది. తెలంగాణలో ఇవాళ ఈ శక్తి ఉన్నది. 33 మెడికల్ కాలేజీలు పెట్టే శక్తి వచ్చింది. అనేక ఇంజినీరింగ్ కాలేజీలు పెట్టేశక్తి వచ్చింది. అనేక రకాలుగా ప్రభుత్వం దగ్గర ధనముంది. కాబట్టి ఆ ధైర్యం వచ్చింది.. అడుగుతున్నడు. అదే సమైక్య రాష్ట్రంలో మన గతి ఎంట్ల ఉండే.. బచ్చన్నపేట చెరువోలెనే మన బతుకు' అన్నారు. రాజేశ్వర్‌రెడ్డి పనిమంతుడు. ఆయన సేవలు రేపు అందుకుంటరు. మళ్లీ మీరే అంటరు.. గర్వంగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మించి పని చేసే తెలివితేటలు ఉన్నయ్. అందుకే యాదన్నకు చెప్పిన.. కేబినెట్ ర్యాంకుతో ఆర్టీసీ చైర్మన్ పెద్దమనిషిగా ఉండు. నీ గౌరవానికి తక్కువ కావొద్దని చెప్పిన. నా మాట మన్నించి గౌరవించిండు. రాజేశ్వర్‌రెడ్డికి సపోర్ట్ చేసిండు. నేను యాదగిరిరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నా. పెద్దలు పొన్నాల లక్ష్మయ్య వచ్చి రాజేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించారు. ఆయనకు కూడా ధన్యవాదాలు మనందరి తెలుపుతున్నా. రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే చేర్యాల రెవెన్యూ డివిజన్‌తో పాటు ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చి ఇచ్చే బాధ్యత నాది. ఎవడైనా వస్తడు. ఇక్కడ రోడ్డు డబుల్ అవుతుంది' తెలిపారు. చేర్యాల దండి దూరమేమి కాదు. దుద్దెడకు సిద్దిపేట ఎంతనో ఇది కూడా అంతే.. ఇక్కడ ఇబ్బందేం లేదు. ఇక్కడ ఇన్‌స్టిట్యూషన్స్ పెడితే సక్సెస్ అవుతయ్. కారు గుర్తుకు ఓటేసి పెద్ద మెజారిటీతో రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609